RNI No: TGTEL/25/A2649

VOICE OF PRAJALU

# వాయిస్ ఆఫ్ ప్రజలు

ప్రజల గొంతుక - నిజం కోసం..

తెలుగు దినపత్రిక

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMABAD ADILABAD

హైదరాబాద్ | సోమవారం, ఏప్రిల్ 6, 2026 | సంపుటి:1 | సంచిక : 5 | పేజీలు: 8 | వెల : రూ.1



ఏపీలోని 5 గ్రామాలను తెలంగాణలో కలపండి అమిత్‌షాకు మంత్రి తుమ్మల లేఖ

## సజీవ రాజ్యాంగానికి

# బలమైన పునాది

- హైకోర్టు జోన్--2 నిర్మాణానికి సీజేఐ శంకుస్థాపన
- న్యాయ--కార్యనిర్వాహక వ్యవస్థల సమన్వయం కీలకం
- లాంఛనం కాదు.. రాజ్యాంగ విధి అన్న సూర్యకాంత్
- దశాబ్దాల కలకు రూపం దిద్దుకున్న ప్రాజెక్టు
- రూ.2,583 కోట్లతో అత్యాధునిక సముదాయం నిర్మాణం
- భవిష్యత్ వందేళ్ల అవసరాల దృష్టితో రూపకల్పన
- అన్ని మతాల ప్రజల కోసం న్యాయాలయం: సీఎం రేవంత్
- ప్రజలకు భరోసా కల్పించే కేంద్రాలుగా కోర్టులు ఉండాలి



హైదరాబాద్: రాజ్యాంగం సజీవంగా ఉండాలంటే న్యాయ, కార్యనిర్వాహక వ్యవస్థలు ఒకే లక్ష్యంతో ముందుకు సాగాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లో నిర్మించనున్న నూతన హైకోర్టు జోన్--2 భవన నిర్మాణానికి ఆయన ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ ఉజ్జల్ భూయాన్, జస్టిస్ ఎస్వీ భట్టి, జస్టిస్ అలోక్ అరాధే, హైకోర్టు చీఫ్ జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్ తదితరులు భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమం కేవలం లాంఛనం కాదని, రాజ్యాంగపరమైన బాధ్యత అని సీజేఐ పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత దశాబ్దకాలంగా ఎదురుచూస్తున్న హైకోర్టు మౌలిక వసతుల కల ఇప్పుడు కార్యరూపం దాలుస్తోందని చెప్పారు. ఈ ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వ సహకారం అభినందనీయమని అన్నారు. న్యాయవ్యవస్థలో మౌలిక సదుపాయాల ప్రాధాన్యతను వివరించిన సూర్యకాంత్, కోర్టు గదులు మాత్రమే కాదు.. వాటి వెనుక ఉన్న నిర్మాణాలు, వ్యవస్థలే అసలు బలమని పేర్కొన్నారు. జోన్--2 నిర్మాణం

(మిగతా 2వ పేజీలో)



## 'స్టార్టప్ స్టేట్‌గా తెలంగాణ దూసుకెళ్తోంది'

- ఆవిష్కరణలు, పెట్టుబడుల్లో దేశానికే దిక్సూచి
- హైదరాబాద్ గ్లోబల్ టెక్ హబ్‌గా ఎదిగింది: కేటీఆర్
- బీఆర్ఎస్ హయాంలో వేగవంతమైన అభివృద్ధి
- ఏఐ, లైఫ్‌సైన్సెస్, ఫిన్‌టెక్, అగ్రిటెక్‌పై దృష్టి
- కొలంబియా బిజినెస్ స్కూల్ వేదికగా వివరాలు
- గ్లోబల్ దిగ్గజాలకు తెలంగాణే కేంద్రం
- యూనికార్న్ సంస్థల పుట్టినిల్లుగా గుర్తింపు
- రాష్ట్రాలే దేశాభివృద్ధికి ఇంజిన్లని వ్యాఖ్య

హైదరాబాద్: తెలంగాణ దేశంలో అత్యంత విజయవంతమైన 'స్టార్టప్ స్టేట్'గా నిలిచిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారక రామారావు తెలిపారు. తెలంగాణ ప్రస్థానం ఆత్మగౌరవం, ఆకాంక్ష, పురోగతికి ప్రతీకగా నిలిచిందని పేర్కొన్నారు. అమెరికాలోని న్యూయార్క్‌లో కొలంబియా బిజినెస్ స్కూల్‌లో జరిగిన 21వ వార్షిక ఇండియా బిజినెస్ కాన్ఫరెన్స్‌లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని

(మిగతా 2వ పేజీలో)




## నాదర్‌గుల్‌లో కాంగ్రెస్ పెద్దల భారీ భూ కుంభకోణం

- హరీశ్‌రావు సంచలన ఆరోపణలు
- రూ.7 వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూమి వివాదం
- హైకోర్టు తీర్పులు అమల్లోనే ఉన్నాయన్న స్పష్టం
- రైతులను బెదిరిస్తున్నారన్న ఆరోపణలు
- చర్యలు తీసుకోకపోతే ఆందోళన హెచ్చరిక

హైదరాబాద్: రంగారెడ్డి జిల్లా నాదర్‌గుల్‌లో రూ.7 వేల కోట్ల విలువైన 373 ఎకరాల ప్రభుత్వ భూమిపై భారీ కుంభకోణం జరుగుతోందని హరీశ్ రావు ఆరోపించారు. ఈ భూమిని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కుటుంబం ఆక్రమించిందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన, నాదర్‌గుల్‌లోని సర్వే నంబర్ 613 (కొత్త 119)లో ఉన్న భూమి ప్రభుత్వానికి చెందినదేనని గతంలోనే స్పష్టమైందన్నారు. ఈ భూములను ప్రభుత్వ భూములుగా ప్రకటించాలని ఉమ్మడి రాష్ట్రంలో

(మిగతా 2వ పేజీలో)

### భయానికి-భరోసాకు

## బెంగాల్ పోరు

- తృణమూల్‌పై 'జంగిల్‌రాజ్' ఆరోపణలు
- చొరబాటుదార్లు ఓటు బ్యాంక్‌గా మారారన్న మోదీ
- అధికారంలోకి రాగానే బయటకు పంపిస్తామన్న హామీ
- శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని విమర్శ
- ప్రజలు గర్వంగా జీవించే వాతావరణం కల్పిస్తామన్న భరోసా
- అవినీతి, కట్‌మనీ రాజకీయాలపై తీవ్ర విమర్శలు
- పోలింగ్‌లో బెదిరింపులను లెక్కచేయొద్దన్న పిలుపు
- మహిళల భద్రత, సాధికారతకు గ్యారంటీ



కోల్‌కతా: పశ్చిమ బెంగాల్‌లో ఈసారి అసెంబ్లీ ఎన్నికలు భయం, భరోసా మధ్య పోరుగా మారాయని

(మిగతా 2వ పేజీలో)



## జూరాలపై బ్రిడ్జి-కమ్ బరాజ్ నిర్ణయం

- కృష్ణానదిపై కొత్త నిర్మాణానికి సూత్రప్రాయ ఆమోదం.. స్థల ఎంపికకు మంత్రి ఉత్తమ్ ఆదేశాలు
- నీటిపారుదల శాఖ సమీక్షలో కీలక నిర్ణయం.. జూరాల మరమ్మతులు పూర్తి చేయాలి
- తాగునీరు, సాగునీటి అవసరాలపై ప్రత్యేక దృష్టి.. నీటి వినియోగంపై ప్రణాళికాబద్ధ చర్యలు
- అన్ని జలాశయాల్లో పూడిక తొలగింపునకు ఆదేశాలు.. నిల్వ సామర్థ్యం పెంపు లక్ష్యంగా చర్యలు

హైదరాబాద్: జూరాల ప్రాజెక్టుకు ఎగువన కృష్ణానదిపై బ్రిడ్జి--కమ్ బరాజ్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకరించింది. నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో జలసౌధలో జరిగిన సమీక్షలో ఈ అంశంపై నిర్ణయం తీసుకున్నారు. బరాజ్ నిర్మాణానికి అనువైన స్థలాన్ని త్వరగా గుర్తించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. జూరాల ప్రాజెక్టు మరమ్మతులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని

(మిగతా 2వ పేజీలో)

## డెడ్‌లైన్ చివరి ఘడియలు: ట్రంప్

- హర్మూజ్ జలసంధిపై 48 గంటల అల్టిమేటం ముగింపుకు సమయం
- షరతుల్లేకుండా మార్గం తెరవాలని డొనాల్డ్ ట్రంప్ హెచ్చరిక
- లేదంటే కీలక ఆస్తులపై దాడులు తప్పవని ట్రంప్ హెచ్చరిక



వాషింగ్టన్: హర్మూజ్ జలసంధిని తెరవాలని అమెరికా విధించిన 48 గంటల గడువు ముగియనున్న వేళ అంతర్జాతీయ వాతావరణం మరింత ఉద్రిక్తంగా మారింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన హెచ్చరికలను మరింత కఠినతరం చేస్తూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన టెలిఫోన్ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ.. ఇరాన్ ఎలాంటి షరతులు లేకుండా హర్మూజ్ జలసంధిపై విధించిన ఆంక్షలను వెంటనే ఎత్తివేయాలని స్పష్టం చేశారు. లేదంటే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు. అవసరమైతే కీలక ఆస్తులను ధ్వంసం చేయడమే కాకుండా ఇరాన్

(మిగతా 2వ పేజీలో)

### బాసరకు మహర్దశ..

## 225 కోట్లతో జ్ఞాన సరస్వతి ఆలయ మహా పునర్నిర్మాణం

- దక్షిణాది ప్రసిద్ధ క్షేత్రానికి భారీ అభివృద్ధి ప్రణాళిక
- ముఖ్యమంత్రి రేవంత్ చేతుల మీదుగా భూమిపూజ
- శృంగేరి పీఠాధిపతుల మార్గదర్శకత్వంలో పనులు
- మూడు రెట్లు విస్తరించనున్న ఆలయ ప్రాంగణం
- శిలామయ నిర్మాణాలతో శాశ్వత రూపకల్పన
- భక్తులకు సమగ్ర సౌకర్యాల కల్పన
- పుష్కరాల నాటికి పనులు పూర్తి లక్ష్యం



వాయిస్ ఆఫ్ ప్రజ

సోమవారం, ఏప్రిల్ 6, 2026

# నాదర్‌గుల్‌లో కాంగ్రెస్ పెద్దల భారీ భూ కుంభకోణం



నారా చంద్రబాబు నాయుడు లేఖ రాయగా, అనంతరం వైఎస్ రాజశేఖర రెడ్డి 2008లో అసెంబ్లీలో ప్రకటించి ¬హ్రా××జకి అప్పగించారని తెలిపారు. 2022 అక్టోబర్ 13న హైకోర్టు సింగిల్, డివిజన్ బెంచ్‌లు ఈ భూముల క్రయవిక్రయాలు చెల్లవని స్పష్టం చేశాయని, విక్రయాల్లో పాల్గొన్న వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని సూచించాయని పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ కేసు సుప్రీంకోర్టులో విచారణలో ఉందని, ఎలాంటి స్టే లేకపోవడంతో హైకోర్టు తీర్పే అమల్లో ఉందని హరీశ్‌రావు తెలిపారు. ల్యాండ్ సీలింగ్ చట్టానికి విరుద్ధంగా ఒక వ్యక్తికి ఇంత భూమి ఉండే అవకాశం లేదని, అయినా 2016లో శివరాజ్ బహదూర్ ఈ భూములను ఆల్ఫా, ఒమేగా, యునిటెక్ కంపెనీలకు విక్రయించాడని ఆరోపించారు. సెక్షన్ 8, 17 ప్రకారం డిక్లరేషన్ లేకుండా విక్రయం చెల్లదని, సెక్షన్ 22ఏ కింద ఈ భూములు నిషేధిత జాబితాలో ఉన్నాయని అధికారులే పేర్కొన్నారని చెప్పారు. ఈ భూముల్లో సుమారు 600 మంది పేద రైతులు తాతముత్తాతల కాలం నుంచి సాగు చేస్తున్నారని, ప్రస్తుతం వారిని భూముల్లోకి రానివ్వకుండా బౌన్సర్లు, రౌడీలను పెట్టి అడ్డుకుంటున్నారని ఆరోపించారు. మహిళా రైతులను బెదిరిస్తూ రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు ఆఫర్లు ఇస్తూ వెళ్లగొట్టే ప్రయత్నం చేస్తున్నారని, బోర్లు, కంచెలను ధ్వంసం చేస్తున్నారని తెలిపారు. ఈ కబ్జాల వెనుక మంత్రి పొంగులేటి కుటుంబం ఉందని, వారి సంస్థలు వివిధ పేర్లతో భూములను ఆక్రమిస్తున్నాయని హరీశ్‌రావు ఆరోపించారు. ఈ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించాలని డిమాండ్ చేశారు. అక్రమ కాంపౌండ్ వాల్‌ను వెంటనే కూల్చాలని, ఆక్రమణదారులను అరెస్ట్ చేయాలని, రైతులను తిరిగి భూముల్లోకి అనుమతించాలని ఆయన కోరారు. రేపు ఉదయం వరకు చర్యలు తీసుకోకపోతే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో కలిసి నాదర్‌గుల్‌కు వెళ్లి ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

# బాసరకు మహర్దశ..
# 225 కోట్లతో జ్ఞాన సరస్వతి ఆలయ మహా పునర్నిర్మాణం




బాసర: దక్షిణ భారతదేశంలో ఏకైక జ్ఞాన సరస్వతి ఆలయంగా ప్రసిద్ధి చెందిన బాసర క్షేత్రం త్వరలోనే కొత్త రూపాన్ని సంతరించుకోనుంది. వేల ఏళ్ల చరిత్ర కలిగిన ఈ పుణ్యక్షేత్రం పునఃనిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.225 కోట్ల భారీ నిధులను కేటాయించింది. ఈ బృహత్తర ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భూమిపూజ చేసి పనులను ప్రారంభించనున్నారు. శృంగేరి పీఠాధిపతుల మార్గదర్శకత్వంలో, ఆగమశాస్త్ర నియమాలకు అనుగుణంగా పనులు చేపట్టనున్నారు. స్థలపురాణం ప్రకారం వేదవ్యాస మహర్షి స్వయంగా ఇసుకతో సరస్వతి, లక్ష్మి, కాళి అమ్మవార్ల విగ్రహాలను ప్రతిష్ఠించిన పవిత్ర క్షేత్రంగా బాసరకు విశేష ప్రాధాన్యం ఉంది. ఈ నేపథ్యంలో ఆలయ అభివృద్ధి పనులను అత్యంత శ్రద్ధతో చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ముందుగా అధికారులు శృంగేరి వెళ్లి పీఠాధిపతుల సూచనలు తీసుకుని మాస్టర్ ప్లాన్‌ను ఖరారు చేశారు. ప్రస్తుతం భక్తుల రద్దీ పెరుగుతుండటంతో ఆలయం విస్తరణ అవసరం ఏర్పడింది. 20 వేల చదరపు అడుగుల ప్రాంగణాన్ని 62 వేల చదరపు అడుగులకు పెంచనున్నారు. గర్భాలయం, అర్ధమండపాన్ని విస్తరించి భక్తులకు విశాల దర్శన సౌకర్యం కల్పించనున్నారు. పునఃనిర్మాణంలో భాగంగా ఆలయంలోని నిర్మాణాలను శిలామయంగా చేపట్టనున్నారు. ఉత్తర దిక్కున 9 అంతస్తుల రాజగోపురం, మిగిలిన మూడు దిక్కుల్లో 7 అంతస్తుల గోపురాలు నిర్మించనున్నారు. ఆలయం చుట్టూ విశాలమైన మాడ వీధులు, పవిత్ర కోనేరు, ఆధ్యాత్మిక తోరణాలు ఏర్పాటు చేయనున్నారు. భక్తుల సౌకర్యార్థం 6 వేల మంది వేచి ఉండగల క్యూ సముదాయాలు, ధ్యాన మందిరం, వంటశాలలు, ప్రసాద కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. అదనంగా అండర్‌పాస్, వాహనాల నిల్వ స్థలం, పుష్పవనం, ఆరోగ్య కేంద్రం వంటి సదుపాయాలు కల్పించనున్నారు. వచ్చే ఏడాది గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని పనులను వేగంగా పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పనులు పూర్తయ్యాక బాసర క్షేత్రం దేశంలోనే అద్భుతమైన ఆధ్యాత్మిక కేంద్రంగా రూపుదిద్దుకోనుంది.



## ఏపీలోని 5 గ్రామాలను తెలంగాణలో కలపండి
# అమిత్‌షాకు మంత్రి తుమ్మల లేఖ

భద్రాచలం సమీపంలోని ఐదు గ్రామాలను తెలంగాణలో విలీనం చేయాలని కోరుతూ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు లేఖ రాశారు. పాలనా సౌలభ్యం, స్థానిక గిరిజనుల సమస్యల పరిష్కారం కోసం ఈ విలీనం అత్యవసరమని ఆయన తన లేఖలో పేర్కొన్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్–తెలంగాణ సరిహద్దుల్లో ఉన్న ఈ ఐదు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మంత్రి తుమ్మల వివరించారు. ఈ గ్రామాలను భద్రాచలంలో విలీనం చేయడం ద్వారా గిరిజనుల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ఈ అంశంపై ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే విలీనానికి సంబంధించిన బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించేలా చర్యలు తీసుకోవాలని ఆయన అమిత్ షాను కోరారు. స్థానిక సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం చొరవ చూపి, సానుకూలంగా స్పందించాలని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

# హైదరాబాద్‌లో ఘోరం.. స్కూటీని ఢీకొట్టి కిలోమీటర్ ఈడ్చుకెళ్లిన డీసీఎం.. మహిళ మృతి



హైదరాబాద్ : హైదరాబాద్ ఐటీ హబ్ మాదాపూర్‌లో శనివారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఓ డీసీఎం వాహనం స్కూటీపై వెళుతున్న దంపతులను వేగంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో స్కూటీ వెనుక కూర్చున్న మహిళ వాహనం కింద చిక్కుకోగా, డ్రైవర్ వాహనాన్ని ఆపకుండా దాదాపు కిలోమీటర్ దూరం ఈడ్చుకెళ్లాడు. ఈ దుర్ఘటనలో హనియా ఆయేషా (22) అనే యువతి అక్కడికక్కడే మృతి చెందగా, ఆమె భర్త అబ్దుల్ బాసిత్ (26) తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసుల వివరాల ప్రకారం కేరళకు చెందిన ఈ దంపతులు నగరంలోని మలబార్ గోల్డ్ స్టోర్‌లో పనిచేస్తున్నారు. శనివారం రాత్రి కూకట్‌పల్లిలో సినిమా చూసి తిరిగి మహేశ్వరంలోని తమ ఇంటికి వెళ్తుండగా మైండ్‌స్పేస్ వద్ద ఈ ప్రమాదం జరిగింది. డీసీఎం ఢీకొన్న వేగానికి అబ్దుల్ బాసిత్ రోడ్డు పక్కన పడిపోగా, ఆయేషా స్కూటీతో పాటు డీసీఎం కింద చిక్కుకుంది. వాహనం కింద నుంచి మంటలు, అరుపులు వస్తున్నా డ్రైవర్ వాహనాన్ని ఆపలేదు. ఇది గమనించిన స్థానికులు, ఇతర వాహనదారులు డీసీఎంను వెంబడించి అడ్డుకున్నారు. వెంటనే డ్రైవర్ అక్కడి నుంచి పరారవ్వగా, క్లీనర్‌ను పట్టుకున్న జనం దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని బాధితులను ఏఐజీ ఆసుపత్రికి తరలించారు. అయితే, అప్పటికే ఆయేషా మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. అబ్దుల్ బాసిత్‌కు తీవ్ర గాయాలు కావడంతో చికిత్స అందిస్తున్నారు. కర్ణాటక రిజిస్ట్రేషన్ ఉన్న ఈ వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మృతురాలి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి, వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మాదాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి, పరారీలో ఉన్న డ్రైవర్ కోసం గాలిస్తున్నారు.

# కవిత కొత్త పార్టీకి ‘టీఆర్ఎస్’ పేరు?..
# తెలంగాణ రాజకీయాల్లో పెను ప్రకంపనలు!



తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తన కొత్త పార్టీ ఏర్పాటు ప్రయత్నాల్లో వేగం పెంచారు. ఈ నెల 25వ తేదీన పార్టీని ప్రారంభించనున్నట్లు ఇప్పటికే ప్రకటించిన ఆమె, దానికి ‘తెలంగాణ రాష్ట్ర సమితి’ (టీఆర్ఎస్) పేరును పరిశీలిస్తున్నట్లు చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. “పాత పేరు, కొత్త జెండా, కొత్త అజెండాతో ప్రజల ముందుకు వస్తాను” అని ఆమె చెప్పడం ఈ చర్చకు మరింత బలాన్నిచ్చింది. దీంతో తెలంగాణ ఉద్యమంతో ముడిపడిన పేరును కవిత సొంతం చేసుకోబోతున్నారా? అనే ఉత్కంఠ నెలకొంది. కేసీఆర్ నాయకత్వంలోని టీఆర్ఎస్ పార్టీ, ‘భారత రాష్ట్ర సమితి’ (బీఆర్ఎస్)గా మారడంతో ప్రస్తుతం టీఆర్ఎస్ పేరు ఎవరైనా వాడుకోవచ్చని కవిత వ్యాఖ్యానించారు. తెలంగాణ ఉద్యమ సెంటిమెంట్‌తో పాటు టీఆర్ఎస్ పేరుతో ముడిపడిన భావోద్వేగాలను తనవైపు తిప్పుకోవాలనేది ఆమె వ్యూహంగా కనిపిస్తోంది. అయితే, పార్టీ పేరు టీఆర్ఎస్ అయినా జెండాలో మాత్రం గులాబీ రంగు ఉండదని ఆమె స్పష్టం చేశారు. తమ పార్టీ ప్రొఫెసర్ జయశంకర్ సిద్ధాంతాల పునాదిపై నడుస్తుందని, ‘బిహార్ సిద్ధాంతాలకు’ తమ పార్టీలో చోటుండదని స్పష్టం చేశారు. పార్టీ రిజిస్ట్రేషన్ కోసం తెలంగాణ జాగృతి బృందం ఇప్పటికే కేంద్ర ఎన్నికల సంఘం వద్ద ‘తెలంగాణ ప్రజా జాగృతి పార్టీ’ పేరుతో ప్రక్రియ ప్రారంభించింది. తమకు ప్రధాన శత్రువు కాంగ్రెస్ పార్టీ అని కవిత ప్రకటించారు. అదే సమయంలో బీఆర్ఎస్‌ను ‘ధనిక పార్టీ’గా ఆమె అభివర్ణించారు. పార్టీ ఆవిర్భావం రోజున అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించి, ఉద్యమకారులతో కలిసి వేదికను పంచుకుంటామని తెలిపారు. డీఎస్పీ విశారదన్ మహరాజ్‌తో కలిసి పనిచేస్తామని వెల్లడించారు. రానున్న ఎన్నికల్లో సిద్దిపేట లేదా గజ్వేల్‌లో మహిళా రిజర్వేషన్లు అమలైతే అక్కడి నుంచి పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని కవిత సూచనప్రాయంగా తెలిపారు. ఆడబిడ్డకు ఓటేయడం అనేది ఒక ఎమోషన్ అని వ్యాఖ్యానించారు. ఢిల్లీ మద్యం కేసు కొట్టివేతను ఉద్దేశిస్తూ.. “అదృష్టవంతుడిని ఎవరూ ఆపలేరు, ప్రకృతి నాకు సహకరిస్తోంది” అని ఆమె అన్నారు. భగవద్గీతలో ఉన్న నీతి ప్రకారం యుద్ధం చేయాల్సిందేనని స్పష్టం చేశారు. ఇదే సమయంలో చంద్రబాబు నాయుడు కష్టపడి పనిచేస్తారని, పార్టీ నిర్మాణంలో టీడీపీ చాలా బలంగా ఉంటుందని ప్రశంసించడం గమనార్హం.

# ‘స్టార్టప్ స్టేట్‌గా తెలంగాణ దూసుకెళ్తోంది’



రాష్ట్ర ప్రగతిని వివరించారు. విద్యార్థులు, పారిశ్రామికవేత్తలు, అంతర్జాతీయ పెట్టుబడిదారులను ఉద్దేశించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో పరిపాలన, ఆవిష్కరణలు, ఆర్థిక వృద్ధిలో విశేష పురోగతి సాధించిందన్నారు. అవకాశాల కోసం ఎదురుచూడకుండా ముందడుగు వేసి పెట్టుబడులను ఆకర్షించేందుకు సమర్థమైన విధానాలు అమలు చేశామని తెలిపారు. హైదరాబాద్ నగరం గ్లోబల్ ఐటీ దిగ్గజాలకు చిరునామాగా మారిందని, అమెజాన్, గూగుల్, ఆపిల్, మెటా, సేల్స్‌ఫోర్స్, ఉబర్, మైక్రాన్ వంటి సంస్థలు తమ కార్యకలాపాలను ఇక్కడ విస్తరించాయని చెప్పారు. టీ–హబ్, వీ–హబ్, టీ–వర్క్స్, టాస్క్ వంటి వేదికల ద్వారా ఆవిష్కరణలకు ప్రోత్సాహం లభించిందన్నారు. స్కైరూట్ ఏరోస్పేస్, డార్విన్‌బాక్స్, జెనోటి, హైరేడియస్ వంటి యూనికార్న్ సంస్థలు హైదరాబాద్ నుంచి పుట్టుకురావడం రాష్ట్ర సామర్థ్యానికి నిదర్శనమన్నారు. లైఫ్‌సైన్సెస్ రంగంలో తెలంగాణ ప్రపంచ వ్యాక్సిన్ రాజధానిగా ఎదిగిందని, ప్రపంచ వ్యాక్సిన్లలో మూడో వంతు ఇక్కడే ఉత్పత్తి అవుతోందని తెలిపారు. దేశాభివృద్ధిలో రాష్ట్రాల పాత్ర కీలకమని కేటీఆర్ పేర్కొన్నారు. భారత్ 28 ఇంజిన్లతో నడిచే ఫార్ములా––1 కార్‌లాంటిదని, ప్రతి రాష్ట్రం తన ప్రత్యేకతతో ముందుకు సాగితేనే సమగ్ర అభివృద్ధి సాధ్యమని చెప్పారు. భవిష్యత్ వృద్ధి కోసం ఏఐ, లైఫ్‌సైన్సెస్, ఫిన్‌టెక్, అగ్రిటెక్ రంగాల సమ్మేళనం కీలకమని పేర్కొంటూ విదేశాల్లో ఉన్న భారతీయులు దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# సజీవ రాజ్యాంగానికి బలమైన పునాది

న్యాయవ్యవస్థకు ‘వేర్లు’ లాంటిదని, భవిష్యత్‌లో వందేళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకొని సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం ఉన్న హైకోర్టు భవనం చారిత్రాత్మకమైనదైనా, ఆధునిక అవసరాలకు సరిపోవడం లేదని తెలిపారు. కొత్త సముదాయం ద్వారా న్యాయవ్యవస్థ స్వయం సమృద్ధిని సాధిస్తుందని చెప్పారు. ఇక్కడ ఏర్పాటు చేసే ఆడిటోరియంలు, రికార్డ్ రూములు న్యాయ అవగాహన, శిక్షణ కార్యక్రమాలకు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ, న్యాయాలయం అన్ని మతాల ప్రజలకు సమానమైన పవిత్ర స్థలమని వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్యంలో న్యాయ, శాసన, కార్యనిర్వాహక వ్యవస్థలు పరస్పర గౌరవంతో పనిచేయాలని చెప్పారు. ఈ భవనం రాబోయే వందేళ్ల పాటు ప్రజలకు న్యాయం అందించే వేదికగా నిలుస్తుందని తెలిపారు. రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్ మాట్లాడుతూ, కోర్టులు ప్రజలకు భరోసా కల్పించే ప్రదేశాలుగా ఉండాలని, న్యాయం అందించడమే కాకుండా ప్రజలు దాన్ని అనుభూతి చెందేలా వ్యవస్థలు ఉండాలని సూచించారు.


# భయానికి-భరోసాకు బెంగాల్ పోరు

ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. అధికార తృణమూల్ కాంగ్రెస్ పాలనను ‘మహా జంగిల్‌రాజ్’గా అభివర్ణిస్తూ తీవ్రంగా విమర్శించారు. ఉత్తర బెంగాల్‌లోని కూచ్‌బెహార్‌లో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆదివారం మోదీ ప్రసంగించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా దిగజారిపోయాయని, జ్యుడీషియల్ అధికారులపైనా దాడులు జరుగుతున్న పరిస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. తృణమూల్ కాంగ్రెస్ చొరబాటుదార్లను ఓటు బ్యాంక్‌గా మార్చుకుందని ఆరోపిస్తూ, అక్రమ వలసల కారణంగా జనాభా నిష్పత్తిలో మార్పులు చోటుచేసుకుంటున్నాయని చెప్పారు. ఈ పరిస్థితులు స్థానిక ప్రజల భద్రత, భవిష్యత్తుపై ప్రభావం చూపుతున్నాయని పేర్కొన్నారు. భాజపా అధికారంలోకి వస్తే అక్రమ వలసలను అడ్డుకుని, చొరబాటుదార్లను దేశం నుంచి పంపిస్తామని హామీ ఇచ్చారు. బెంగాల్ ప్రజలు తమ సొంత గడ్డపై గర్వంగా తలెత్తుకుని జీవించే పరిస్థితి తీసుకువస్తామని తెలిపారు. అవినీతి, కట్‌మనీ రాజకీయాలకు ప్రతీకగా మారిన తృణమూల్‌ను ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. పోలింగ్ రోజున ఎలాంటి బెదిరింపులు ఎదురైనా వెనుకడుగు వేయకుండా ఓటు హక్కు వినియోగించాలని కోరారు. ఎన్నికల సంఘంపై పూర్తి విశ్వాసం ఉందని, ఎన్నికలు స్వేచ్ఛగా జరుగుతాయని చెప్పారు. అధికారంలోకి వచ్చిన తర్వాత అవినీతి, అక్రమాలపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మహిళల భద్రత, సాధికారతకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని తెలిపారు.

# జూరాలపై బ్రిడ్జి-కమ్ బరాజ్ నిర్ణయం

స్పష్టం చేశారు. ప్రస్తుతం జూరాలలో 1.66 టీఎంసీల నీరు నిల్వ ఉండగా, నారాయణపూర్ నుంచి 0.5 టీఎంసీల ఊట నీరు వచ్చే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈ నీరు సకాలంలో అందకపోతే తాగునీటి అవసరాల్లో కొరత ఏర్పడే అవకాశం ఉందని హెచ్చరించారు. పంటల సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని నీటి వినియోగాన్ని ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని మంత్రి సూచించారు. ఈ బాధ్యతను ఆయా ప్రాజెక్టుల చీఫ్ ఇంజనీర్లు స్వయంగా తీసుకోవాలని ఆదేశించారు. నిల్వలను తాగునీటి అవసరాలకు కూడా రక్షించాలని చెప్పారు. నాగార్జునసాగర్ ఎడమ కాల్వ పరిధిలో సాగు దాదాపు పూర్తయిందని, అవసరమైన చోట మాత్రమే నీటి సరఫరా చేయాలని సూచించారు. కాల్వలకు నీటి సరఫరా నిలిపివేయడానికి ముందు చెరువులను నింపాలని ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని జలాశయాల్లో పూడిక తొలగింపునకు చర్యలు తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. సాధ్యమైన చోట రైతులకు పూడిక మట్టిని ఉచితంగా అందించి, పంట పొలాల్లో వినియోగించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. పూడిక కారణంగా జలాశయాల నిల్వ సామర్థ్యం గణనీయంగా తగ్గిందని గుర్తు చేస్తూ, త్వరితగతిన ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులకు ఆదేశించారు.

# డెడ్‌లైన్ చివరి ఘడియలు: ట్రంప్



చమురు వనరులను స్వాధీనం చేసుకుంటామని తెలిపారు. ఇదే సమయంలో హర్మూజ్ జలసంధి అంశంపై చర్చలకు ముందుకొస్తున్న ఇరాన్ ప్రతినిధులకు పరిమిత క్షమాభిక్ష ప్రకటించినట్లు చెప్పారు. అయితే ఒప్పందం కుదరకపోతే కఠిన చర్యలకు వెనుకాడబోమని తేల్చిచెప్పారు. గత పరిణామాలను ప్రస్తావిస్తూ ట్రంప్ మరో సంచలన ఆరోపణ చేశారు. ఇరాన్‌లో నిరసనకారులకు మద్దతుగా ఆయుధాలు పంపించినప్పటికీ అవి వారికి చేరలేదని, మధ్యలో కుర్దిష్ మార్గాల ద్వారా మళ్లిపోయి ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేశారు. మరోవైపు అల్టిమేటం ముగియనున్న వేళ ఇరాన్ తన వైఖరిని మార్చుకోలేదు. అమెరికా హెచ్చరికలను పూర్తిగా తోసిపుచ్చుతూ కఠినంగా స్పందించింది. ఇరాన్ సైనిక వర్గాలు ట్రంప్ వ్యాఖ్యలను ఖండిస్తూ అవి అస్థిరతకు సంకేతమని పేర్కొన్నాయి. ఇరాన్ ప్రతినిధులు హెచ్చరిస్తూ.. శత్రుత్వం పెరిగితే అమెరికా తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని చెప్పారు. ఇరాన్‌ను ఓడించాలన్న ప్రయత్నం విఫలమవుతుందని, పరిస్థితులు మరింత విషమిస్తాయని స్పష్టం చేశారు. హర్మూజ్ జలసంధి ప్రపంచ చమురు రవాణాలో అత్యంత కీలక మార్గంగా ఉంది. ప్రపంచ చమురు సరఫరాలో సుమారు 20 శాతం ఈ మార్గం ద్వారానే జరుగుతోంది. ఈ మార్గం మూసివేయబడితే అంతర్జాతీయ చమురు ధరలు భారీగా పెరిగే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో గడువు ముగిసిన తర్వాత ట్రంప్ తీసుకునే నిర్ణయం ఏదన్నది ప్రపంచవ్యాప్తంగా ఉత్కంఠగా మారింది.

# ఉప్పల్ - నారపల్లి ఎలివేటెడ్ కారిడార్‌కు మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి పేరుపై బీజేపీ అభ్యంతరం - రాజకీయ ద్వేషానికి నిదర్శనం

**బండారి రాజిరెడ్డి పేరుపై బీజేపీ రాజకీయ దాడి**

**ప్రజా గౌరవాన్ని అవమానించే కుట్ర**

**వియస్. బోస్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు**

నాచారం (వాయిస్ టుడే): ఉప్పల్--నారపల్లి ఎలివేటెడ్ కారిడార్‌కు మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి పేరు పెట్టడాన్ని బీజేపీ వ్యతిరేకించడం అనేది కేవలం అభిప్రాయ భేదం కాదని, ఇది రాజకీయ ద్వేషం, కక్ష సాధింపు, ప్రజా భావాలపై ప్రత్యక్ష దాడి అని భారత కమ్యూనిస్ట్ పార్టీ (సీపీఐ) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వియస్. బోస్ తీవ్రంగా విమర్శించారు.సీపీఐ ఉప్పల్ నియోజకవర్గసమితి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో బోస్ ఈ ప్రకటన చేశారు.ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వియస్. బోస్. మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో బండారి రాజిరెడ్డి కాప్రా మున్సిపాలిటీ ఛైర్మన్‌గా, ఉప్పల్ నియోజకవర్గ మొదటి శాసనసభ్యుడిగా, సామాన్య ప్రజలతో మమేకమై పనిచేసిన సౌమ్య నాయకుడన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడి విశ్వాసాన్ని గెలుచుకున్న నాయకుడి పేరును ఒక ప్రజా ప్రాజెక్టుకు ప్రస్తుత ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వడాన్ని కూడా బీజేపీ జీర్ణించుకోలేకపోవడం ఆ పార్టీ యొక్క అసలు స్వరూపాన్ని బహిర్గతం చేస్తోందన్నారు . బీజేపీ నాయకత్వం సమాధానం చెప్పాలని, ప్రజల కోసం



పనిచేసిన నాయకుడి పేరుపై ఎందుకు మీకు ఇంత ద్వేషం? అని వారు ప్రశ్నించారు. ఈ వ్యతిరేకత వెనుక మీ రాజకీయ అజెండా ఏమిటి? ప్రజల గౌరవాన్ని అవమానించడం ద్వారా మీరు ఏ ప్రయోజనం పొందాలనుకుంటున్నారు? ప్రజా సమస్యలపై స్పందించలేని బీజేపీ, ఇప్పుడు పేర్ల రాజకీయంతో ప్రజలను దారి మళ్లించే ప్రయత్నం చేస్తోందని వారు విమర్శించారు . అభివృద్ధి, ఉపాధి, ధరల నియంత్రణ వంటి కీలక అంశాలపై విఫలమైన బీజేపీ నాయకత్వం, ఇప్పుడు చరిత్రను వక్రీకరించి, ప్రజా నాయకుల గౌరవాన్ని దెబ్బతీయాలని చూస్తోందన్నారు.అదే విధంగా దక్షిణాది రాష్ట్రాలపై ఆర్థిక వివక్ష ద్వారా బీజేపీ ద్వంద్వ వైఖరి ఖండనీయమన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆర్థిక వివక్ష సరికాదన్నారు. ఈశాన్య రాష్ట్రాలకు ఒక్క రూపాయి ఇస్తే తిరిగి ఏడు రూపాయాలు ఇస్తున్న బీజేపీ, దక్షిణాది రాష్ట్రాలు ఒక్క రూపాయి ఇస్తే కేవలం నలభై పైసలు మాత్రమే తిరిగి ఇస్తున్న అన్యాయాన్ని ఎలా సమర్థించుకుంటుందన్నారు? ఇది సమాఖ్య వ్యవస్థకు విరుద్ధమైన, ప్రాంతీయ అసమానతలను పెంచే ప్రమాదకర విధానమన్నారు . ఇలాంటి ఆర్థిక వివక్ష కొనసాగుతుండగానే, ఉప్పల్--నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ వంటి ప్రాజెక్టులను పూర్తిగా కేంద్ర నిధులతోనే నిర్మిస్తున్నామని బీజేపీ చెప్పడం పూర్తిగా తప్పుదారి పట్టించే ప్రకటన అన్నారు . వాస్తవానికి భూసేకరణ వంటి భారీ ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తోందని . ఈ నిజాలను దాచిపెట్టి "మేమే అన్నీ చేస్తున్నాం" అనే మేకపోతు గాంభీర్యం ప్రదర్శించడం ప్రజలను మోసం చేయడమేనని అన్నారు. దక్షిణాది రాష్ట్రాలపై జరుగుతున్న ఆర్థిక అన్యాయాన్ని వెంటనే ఆపాలని . కేంద్రం తన వైఖరిపై స్పష్టత ఇవ్వాలి. లేకపోతే ప్రజల్లో పెరుగుతున్న అసంతృప్తికి బీజేపీనే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు జీ. దామోదర్ రెడ్డి, సీపీఐ ఉప్పల్ మండల కార్యదర్శి టి. సత్య ప్రసాద్,ఎఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె. ధర్మేంద్ర, సీపీఐ మండల కార్యవర్గ సభ్యులు నర్సింహా రావు, గిరిబాబు పాల్గొన్నారు.



## హైదరాబాద్‌లో సిటీ సివిల్ కోర్ట్స్ బార్ అసోసియేషన్ వార్షిక వేడుకలు

హైదరాబాద్ : ఏప్రిల్ 05: హైదరాబాద్ నగరంలోని సిటీ సివిల్ కోర్ట్స్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వార్షిక గెట్-టుగెదర్ మరియు సాంస్కృతిక దినోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సిటీ సివిల్ కోర్ట్స్ ప్రధాన న్యాయమూర్తి శశిధర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొనీ తెలంగాణ బార్ కౌన్సిల్ నూతన సభ్యులను సన్మానించారు. అనంతరం సిటీ సివిల్ కోర్ట్ బార్ అసోసియేషన్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ మహమ్మద్ అఫ్జల్ పాషాను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ యూనిట్‌లకు చెందిన న్యాయమూర్తులు మరియు బార్ కౌన్సిల్ నూతన సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమం ఆదివారం నగర సివిల్ కోర్ట్స్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు, పరస్పర అభినందనలు, మరియు న్యాయవాదుల మధ్య ఐక్యతను పెంపొందించే కార్యక్రమాలు జరిగాయి.




## నేతాజీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉషోదయ కాలనీలో చలివేంద్రం ఏర్పాటు

కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 5(వాయిస్ టుడే ): ఈ కార్యక్రమానికి మన కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత్ రెడ్డి , మైసి శ్రీనివాస్ , సంజీవ్ రెడ్డి ముఖ్యంగా పాల్గొనడం జరిగింది. అదేవిధంగా చలివేంద్రం ఏర్పాటు చేసిన నేతాజీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దేగల సతీష్ బాబు , రంజిత్ , కుంపట్ల శ్రీనివాస్ , సురేంద్రనాథ్ రెడ్డి , నరసింహ రెడ్డి , డేవిడ్ రాజు , రమేష్ , నారాయణ , సత్యనారాయణ , వికాస్ మరియు ఇతర సభ్యులందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ చలివేంద్ర కార్యక్రమం ఏప్రిల్, మే రెండు నెలల పాటు కొనసాగుతూ, అవసరమైన పేద ప్రజలకు దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.

## మల్లికార్జున్ నగర్ కాలనీలో విస్తృతంగా పర్యటించిన పరమేశ్వర్ రెడ్డి

**అభివృద్ధి పనులతో కాలనీలలో సమస్యల పరిష్కారం**

**ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి**



నాగారం, ఏప్రిల్ 5:-(వాయిస్ టుడే): అభివృద్ధి పనులతో ఉప్పల్ డివిజన్ పరిధిలోని స్వరూప్ నగర్ కాలనీలలో సమస్యలను పరిష్కరించనున్నట్లు ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. కాలనీలలో ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులను చేపడుతున్నట్టుగా చెప్పారు. ఆదివారం ఉప్పల్ డివిజన్లోని మల్లికార్జున్ నగర్ కాలనీలో అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి కాలనీ లో పర్యటించి సమస్యలను పరమేశ్వర్ రెడ్డి తెలుసుకున్నారు. మల్లికార్జున్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి దృష్టికి కాలనీలో ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు తీసుకువచ్చారు. కాలనీలో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టాలని పరమేశ్వర్ రెడ్డిని కోరారు. దీంతోపాటు డ్రైనేజీ సమస్య కూడా తీవ్రంగా ఉందనే విషయాన్ని పరమేశ్వర్ రెడ్డి దృష్టికి వివరించారు. మల్లికార్జున్ నగర్ కాలనీలో సిసి రోడ్డు తో పాటు డ్రైనేజీ సమస్య శాశ్వత పరిష్కారానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలనీ మల్లికార్జున్ నగర్ కాలనీ నాలా పూడికతీత పనులను వేగవంతంగా చేపట్టాలని పరమేశ్వర్ రెడ్డి ఈ సందర్భంగా అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సత్తిరెడ్డి, నగేష్, రంగారెడ్డి, రంగనాథ్ గౌడ్, గాలయ్య, ఓబుల్ రెడ్డి, నారాయణరెడ్డి , ఓబులేష్, సంతోష్, మూర్తి, కొండల్ రెడ్డి, సమ్మయ్య పాల్గొన్నారు.



## కిరణ్ కార్ సర్వీస్ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

కుత్బుల్లాపూర్ (వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ మల్లంపేట్ లోని కేవీర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన కిరణ్ కార్ సర్వీస్ సెంటర్ ను ప్రారంభించిన మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలను అందించి వారి నుండి మన్ననలు పొంది వారి వ్యాపారం దినదిన అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, సురేష్ రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ, అర్కల అనంత స్వామి ముదిరాజ్, జక్కుల శ్రీనివాస్ యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి, టాక్స్ వైస్ చైర్మన్ నల్తూరి కృష్ణ, నాయకులు జలిగం రాకేష్, కుంట్ల నందు, ఈ శ్రీనివాస్, యువ నాయకులు మాదాస్ ఆదిత్య, అనిల్ రెడ్డి, మల్లేష్, నిర్వాహకులు బెజ్గాం శ్రీనివాస్ గుప్తా, మరియు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి



నాగారం, ఏప్రిల్ 5:-(వాయిస్ టుడే): భారత మాజీ ఉప ప్రధానమంత్రి బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. స్వాతంత్ర సమరయోధుడు భారత ప్రభుత్వంలో అనేక కీలక పదవులు చేపట్టాడని అన్నారు. నిజాయితీ గల నాయకుడైన మాజీ భారత ఉప ప్రధాన మంత్రి బాబూ జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకల్లో భాగంగా ఉప్పల్ నియోజక వర్గంలో డా ఏ ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలో జమ్మి గడ్డ బి జె ఆర్ కాలనీ చౌరస్తా లో ఉన్న బాబు జాగ్జీవన్ రామ్ కి మరియు మహనీయులు బాబాసాహెబ్ అంబేద్కర్ కి మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాలకు పూలమాల వేసి వారు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, జమ్మి గడ్డ జ్ఞానమల టీమ్ ఆర్గనైజర్ తాడూరి గగన్ కుమార్, జ్ఞానమల సభ్యులు నీరు కొండ సతీష్ బాబు, ఎస్ ఏ రహీమ్, నరసింహా చారి, కొమ్ము ఉపేందర్,శ్రీను , కుమారస్వామి,ఆనంద్ చారి, చిన్నా, సందీప్ గౌడ్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.



## కెఎస్5 మీడియా ఎంటర్‌టైన్‌మెంట్ యూట్యూబ్ ఛానల్‌ను ప్రారంభించిన హరీష్ రావు

హైదరాబాద్, ఏప్రిల్ 5(వాయిస్ టుడే): మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత టి. హరీష్ రావు ఆదివారం తన నివాసంలో కెఎస్5 మీడియా ఎంటర్‌టైన్‌మెంట్ యూట్యూబ్ ఛానల్‌ను ప్రారంభించారు. కెఎస్5 మీడియా చైర్మన్ డి. కాశీనాథ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ఛానల్‌ను, బృంద సభ్యులు మరియు మీడియా ప్రముఖుల సమక్షంలో అధికారికంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ, కెఎస్5 మీడియా బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. మీడియా వేదికలు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొంటూ, ప్రజల్లో సానుకూల విలువలు, సామాజిక బాధ్యతను పెంపొందించేలా అర్థవంతమైన కంటెంట్‌ను అందించాలని సూచించారు. ఈ ఛానల్ గొప్ప విజయాలను సాధించాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కెఎస్5 మీడియా చైర్మన్ కాశీనాథ్, హరీష్ రావును సన్మానించి, తమ ఆహ్వానాన్ని స్వీకరించి కార్యక్రమానికి హాజరైనందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్శకుడు ప్రకాశ్, కళాకారిణి జ్యోతి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## బీహెచ్‌ఈఎల్‌లో ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు

శేరిలింగంపల్లి, ఏప్రిల్ 5(వాయిస్ టుడే): డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలను భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ రామచంద్రాపురం వద్ద ఆదివారం ఘనంగా నిర్వహించారు. బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లోని డాక్టర్ జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద జరిగిన ఈ కార్యక్రమానికి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వై. శ్రీనివాస రావు ముఖ్య అతిథిగా హాజరై పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా శ్రీనివాస రావు మాట్లాడుతూ, డాక్టర్ జగ్జీవన్ రామ్ దేశానికి అందించిన అపార సేవలను, సమాజంలోని బలహీన వర్గాల అభ్యున్నతికి చేసిన నిరంతర కృషిని కొనియాడారు. సామాజిక న్యాయం, దేశ నిర్మాణంలో ఆయన చేసిన కృషి ఆదర్శప్రాయమని, భావితరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని బీహెచ్‌ఈఎల్ ఎస్సీ ఎస్టీ జయంతి వర్ధంతి వేడుకల కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. సాధారణ మేనేజర్ మానవ వనరులు సంధ్యా కార్, వేడుకల కమిటీ అధ్యక్షుడు బిగన్న, అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి వినోద్, ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు రహ్మాన్, ఎస్సీ ఎస్టీ సంఘం అధ్యక్షుడు సురేందర్ తదితరులు పాల్గొన్నారు. అదనంగా హరి సింగ్, నాగమోహన్, రవి కిరణ్ గౌడ్, యేసుదాస్, హరీష్ బాబు సహా పలువురు సభ్యులు, ఉన్నతాధికారులు, ఉద్యోగులు మరియు సంఘ ప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరై మహానేతకు నివాళులు అర్పించారు.



## కీసరలో ఉచిత వైద్య శిబిరం -- ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి

నాగారం, ఏప్రిల్ 5:-(వాయిస్ టుడే) కీసర డివిజన్-1 పరిధిలోని కీసర గ్రామంలో ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. తుడుం శ్రీనివాస్ ఆహ్వానంతో అరహ ఐ కేర్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో గ్రామస్తులకు ఉచిత కంటి పరీక్షలు, రక్తపోటు (బీపీ) చెకప్‌లు నిర్వహించారు. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో కంటి సంబంధిత సమస్యలు, రక్తపోటు వంటి దీర్ఘకాలిక వ్యాధులు పెరుగుతున్న నేపథ్యంలో, ఈ శిబిరం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా నిలిచింది. నిపుణులైన వైద్యులు పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు మరియు ఆరోగ్య సూచనలు అందించారు. ముందస్తు గుర్తింపుతో వ్యాధులను నియంత్రించవచ్చని వైద్యులు సూచించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ నాయకపు మాధురి మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆరోగ్యంపై శ్రద్ధ చూపుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని తెలిపారు. శిబిరానికి హాజరైన ప్రజల సౌకర్యార్థం మంచినీటి ఏర్పాట్లు కూడా చేయడం విశేషం. ఈ కార్యక్రమంలో బీజేపీ మేడ్చల్ జిల్లా కార్యదర్శి బోడ శ్రీనివాస్, కీసర బంగారమైసమ్మ దేవాలయ చైర్మన్ తుడుం యాదగిరి, ప్రధాన కార్యదర్శి కుంటోళ్ళ సత్యనారాయణ, మాజీ వార్డు సభ్యులు శీలం మల్లేష్, అంబేద్కర్ సంఘం మాజీ అధ్యక్షుడు మొరుగు రవీందర్, కీసరగుట్ట మాజీ ట్రస్ట్ బోర్డ్ సభ్యుడు రాగుల రమేష్ ముదిరాజ్, తుడుం ఆగమయ్య, కుంటోల్ల ఆంజనేయులు, మొరుగు సురేష్, నారాయణ, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలకు సమీపంలోనే నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ శిబిరం విశేష స్పందన పొందింది. ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై పరీక్షలు చేయించుకోవడం కార్యక్రమం విజయాన్ని సూచిస్తోంది. ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని స్థానికులు కోరుతున్నారు.

వాయిస్
హైదరాబాద్
సోమవారం 6 ఏప్రిల్ 2026



## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి

కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 5(వాయిస్ టుడే): సమరయోధుడు, సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతిని శ్రీనివాస్ నగర్,కట్టమైసమ్మ బస్తీ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహా ఎమ్మార్పీఎస్ ముత్యపాగ నరసింహారావు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ భారత రాజకీయ చరిత్రలో సాధారణ ప్రజల కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహానేత. దేశ నిర్మాణంలో సామాజిక సమానత్వం కోసం చేసిన సేవలు చిరస్మనీయం. అయిన ఆశయాలు యువతకు స్ఫూర్తి, పేదల వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం చేసిన కృషి చాలా ప్రశంసనీయం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సలహాదారులు డి . రావేందర్,ఎం నర్సింగ్ రావు,డి వెంకటేష్ ,జనరల్ సెక్రటరీ డి శ్రీనివాస్ ,వైస్ ప్రిడినెంట్ ఎం బలరాం,వర్కింగ్ ప్రిడినెంట్ శ్రీహరి ,నరేష్ బుచ్చిరెడ్డి ,రాగల ఆనంద్ కుమార్ ఎం ఎ ఎచ్ మార్కెట్ మీడియా ఇంచార్జ్ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జాతీయ అవార్డు తదితరులు పాల్గొన్నారు.



## హామీలు అమలు చేయడం అభినందనీయం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

### మున్సిపల్ ఎన్నికల్లో ఇచ్చిన హామీని గెలిచిన వెంటనే అమలు చేసిన 11వ వార్డు కౌన్సిలర్ సుల్తాన్పురం ఈశ్వరమ్మ

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని 11వ వార్డ్ కౌన్సిలర్ సుల్తాన్పురం ఈశ్వరమ్మ మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఏర్పాటు చేసిన రెండు రూపాయలకే మినరల్ వాటర్ ప్లాంట్ ను ఆదివారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ ఇస్నాపూర్ మున్సిపాలిటీలో ప్రజలు ఎంతో నమ్మకంతో బిఆర్ఎస్ పార్టీకి అధికారం అందించారని.. వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ పరిష్కారానికి నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. అతి త్వరలో మున్సిపల్ పరిధిలో 15 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడమైనట్లు తెలిపారు. ప్రతి వార్డు అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సుమలత, మున్సిపల్ కమిషనర్ వెంకట కిషన్ రావు, మాజీ జెడ్పీటీసీ శ్రీకాంత్ గౌడ్, మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి. ఆయా వార్డుల కౌన్సిలర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం

### పటాన్చెరులో ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి.

పటాన్చెరు: భారత మాజీ ఉప ప్రధాని, దేశంలో సామాజిక న్యాయ సాధనకు అవిరళ కృషి చేసిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకుని ఆదివారం పటాన్చెరు పట్టణంలోని ఆయన కాంస్య విగ్రహానికి స్థానిక మాజీ ప్రతినిధులు, పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో సామాజిక న్యాయం, సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన మహానేత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు.



## ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు రూ.2/-కి స్వచ్ఛమైన మినరల్ వాటర్ సరఫరా

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : ఇస్నాపూర్ మున్సిపాలిటీ, మల్లికార్జున కాలనీ, విరన్న వెంచర్లో 11వ వార్డ్ కౌన్సిలర్ సుల్తానుపురం ఈశ్వరమ్మ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు రూ.2/–కి స్వచ్ఛమైన మినరల్ వాటర్ సరఫరా చేసే యంత్రాన్ని ఏర్పాటు చేసి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాద్రి పృథ్వీరాజ్. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, వీణ= ఫౌండేషన్ కో–ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ రూ.2/–కి స్వచ్ఛమైన తాగునీటిని అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని తెలిపారు. ప్రజల నమ్మకాన్ని దృష్టిలో ఉంచుకుని ఇటువంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజలకు ఉపయోగపడే మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఆయన ఆకాంక్షించారు.

# అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్

### మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్

### చిట్కుల్‌లో ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : భారతదేశ సామాజిక, రాజకీయ చరిత్రలో అణగారిన వర్గాల గొంతుకను వినిపించిన మహోన్నత వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ కొనియాడారు. ఆదివారం బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను పురస్కరించుకొని, చిట్కుల్ లోని ఆయన క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ ఒక సామాన్య కుటుంబంలో జన్మించి, అంటరానితనం వంటి సామాజిక రుగ్మతలను ఎదుర్కొని దేశ ఉప ప్రధాని స్థాయికి ఎదిగిన బాబుజీ జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో దళితులు, వెనుకబడిన వర్గాలు ఎదుర్కొంటున్న వివక్షను రూపుమాపేందుకు ఆయన పార్లమెంటు లోపల, బయట నిరంతరం శ్రమించారని గుర్తుచేశారు. సామాజిక న్యాయం కేవలం కాగితాలకే పరిమితం కాకుండా, అణగారిన వర్గాలకు ప్రభుత్వ ఫలాలు అందేలా చూడటంలో ఆయన కీలక పాత్ర పోషించారని వివరించారు. దేశం కరువు కాటకాలతో అలమటిస్తున్న తరుణంలో, కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా బాబు జగ్జీవన్ రామ్ చూపిన చొరవ అద్వితీయమని మధు ముదిరాజ్ కొనియాడారు. శాస్త్రవేత్తలను ప్రోత్సహించి, ఆధునిక సాగు పద్ధతులను ప్రవేశపెట్టడం ద్వారా దేశాన్ని 'అన్నపూర్ణ'గా మార్చిన ఘనత ఆయనదేనని అన్నారు. హరిత విప్లవం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో ఆయన వేసిన పునాదులే నేడు దేశాన్ని ఆహార భద్రతలో అగ్రగామిగా నిలబెట్టాయని స్పష్టం చేశారు. బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను నిజం చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. అణగారిన వర్గాల ఆర్థిక ఎదుగుదల కోసం ఇందిరా గాంధీ హయాం నుండి నేటి వరకు కాంగ్రెస్ అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాల వెనుక బాబుజీ ఆలోచనా విధానం ఉందని ఆయన గుర్తు చేశారు. కుల మతాలకతీతంగా, పేదరిక నిర్మూలనే ధ్యేయంగా పనిచేయడమే ఆ మహనీయుడికి మనం ఇచ్చే అసలైన గౌరవమని తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీలలో సత్తాచాటిన క్రీడాకారులకు బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ చేతుల మీదుగా నగదుపురస్కారం అందజేత

కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 5(వాయిస్ టుడే): జిహెచ్ఎంసి కొంపల్లి సర్కిల్ పరిధి దూలపల్లి లోని సెంట్ మాటిస్ ఇంజనీరింగ్ కళాశాల లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆడిటోరియంలో తెలంగాణ మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 2025–26 సంవత్సరానికి గాను కరీంనగర్ లో జరిగిన స్టేట్ లెవెల్ లో పోటీలలో మహిళల, పురుషుల మరియు ఓవరాల్ ఛాంపియన్షిప్ మన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సాధించి మరియు అజ్మీర్(రాజస్థాన్)లో జరిగిన జాతీయ స్థాయి పోటీలలో ఓవరాల్ ఛాంపియన్షిప్ రన్నరప్ తెలంగాణా రాష్ట్ర మా సాధించిన సందర్భంగా ఛాంపియన్షిప్లలో సత్తా చాటిన " మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్" సభ్యులకు నగదు పురస్కార అందజేత కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ, రాష్ట్రస్థాయిలలో సత్తా చాటిన అథ్లెట్స్ కు మెమెంటోతో పాటు, నగదు పురస్కారం, బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన నిత్యజీవితంలో ఏదో ఒక క్రీడనుకొనసాగించినప్పుడు శారీరక దృఢత్వంతో పాటు మానసిక దృఢత్వం, క్రమశిక్షణ పెంపొందు తాయన్నారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మాస్టర్స్ అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షులు మర్రి లక్ష్మణ్ రెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సెక్రటరీ డి.లక్ష్మి, ట్రెజరర్ శ్రీ లక్ష్మమ్మ, ఆర్గనైజింగ్ సెక్రటర్ డ్ .పి .జె .వి .రత్నా కుమార్, జాయింట్ సెక్రెటర్ నరేష్ పాల్గొన్నారు.




భువనగిరిలో జరిగిన బాబు జాగ్జీవన్ రామ్ జయంతి వేడుకలలో పాల్గొన్న భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, భువనగిర్రి పట్టణ మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్, భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబు రావు, యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవైజ్ చిస్తీ ఆధ్వర్యంలో బాబు జాగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న దృశ్యం.

– యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో (వాయిస్ టుడే ప్రతినిధి )

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



నాగారం, ఏప్రిల్ 5:–(వాయిస్ టుడే): ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీ మందముల పరమేశ్వర్ రెడ్డి సహకారంతో శక్తి సాయి నగర్ డివిజన్లో యాదవ సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి 22 లక్షలు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఆదివారం పాలాభిషేకం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో యాదవ సంఘం కమ్యూనిటీ హాల్ వద్ద జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ కుమార్ మాట్లాడుతు ముఖ్యమంత్రి నిర్ణయాన్ని హర్షిస్తూ ప్రజల అవసరాలను గుర్తించి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం అభినందనీయమన్నారు. యాదవ సంఘం అభివృద్ధికి ఇది ఎంతో దోహదపడుతుందన్నారు. అలాగే ప్రాంత అభివృద్ధి కోసం తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, యాదవ సంఘం సభ్యులు భారీగా పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం సభ్యులు యెల్లేష్ యాదవ్, రాజ్‌కుమార్ యాదవ్, మల్లి యాదవ్, కుమార్ యాదవ్, మధు యాదవ్, వినేష్ యాదవ్ ,ఉమ్మడి మల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు కప్పర సాయి కిరణ్ అలాగే మహిళా నాయకురాళ్లు జమీలా బేగం, శైలజ, సునీత, లావణ్యలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ధనరాజ్ జైన్ జ్యువెలర్స్, ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న తమ ఫెస్టివ్ లక్కీడ్రా 2026




హైదరాబాద్‌లోని చంపాపేట్, ఎంవైఆర్ గార్డెన్స్‌లో ముగించింది. ఈ సందర్భంగా 30 లక్షల వరకు విలువైన బహుమతుల విజేతలను ప్రకటించింది. మార్చి 8 నుండి ఏప్రిల్ 4 వరకు జరిగిన ఈ ప్రచారం, వేలాది మంది వినియోగదారులకు పండుగ ఆభరణాల షాపింగ్‌ను ఒక ఉత్సాహభరితమైన సీజన్‌గా మార్చింది.

ఈ కార్యక్రమానికి గ్రాండ్ ప్రైజ్ విజేతల ప్రకటన ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ప్రతిష్టాత్మకమైన మారుతి సుజుకి ఎర్టిగాను శంకర్‌పల్లికి చెందిన ఇష్రత్ బేగం గెలుచుకోగా, ఐదు టీవీఎస్ అపాచీ బైక్‌లను రుఖయ్యా సుల్తానా, బండే నవాజ్, అఫ్షీన్, గౌస్ మొహిద్దీన్ మరియు రుబీనా బేగంలకు ప్రదానం చేశారు. గ్రాండ్ ప్రైజ్‌లతో పాటు, క్యాంపెయిన్ అంతటా నిర్వహించిన లక్కీ డ్రాల ద్వారా ప్రతి వారం 10 మంది విజేతలను కూడా ఎంపిక చేశారు. ఈ బహుమతులలో ఎల్‌జి రిఫ్రిజిరేటర్లు, ఎల్‌జి వాషింగ్ మెషీన్లు, ఎల్‌జి టెలివిజన్లు, మరియు వన్‌ప్లస్ నార్డ్ స్మార్ట్‌ఫోన్‌ల వంటి ప్రీమియం గృహోపకరణాలు మరియు గాడ్జెట్‌లు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో ధనరాజ్ జైన్ జ్యువెలర్స్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ధ్రువ్ రాంకా మాట్లాడుతూ,మా వ్యాపారానికి మా వినియోగదారులే ఎల్లప్పుడూ వెన్నెముక. వారి నమ్మకానికి కృతజ్ఞతలు తెలియజేయడానికి మరియు అనేక కుటుంబాలకు ఆనందాన్ని పంచడానికి ఈ సంవత్సరం లక్కీ డ్రా మా మార్గం తెలిపారు.

## నీటివనరులపై జీవనం సాగిస్తున్న వారికి అండగా నిలిచిన నీలం మధు ముదిరాజ్

### సొంత నిధులతో తిమ్మక్క చెరువులో గుర్రపు డెక్క తొలగింపు.



రాజకీయాలంటే కేవలం పదవులు మాత్రమే కాదు, ప్రజల కష్టాల్లో తోడుండటమేనని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ మరోసారి నిరూపించారు. గత కొంతకాలంగా పటాన్ చెరు పట్టణ పరిధిలోని తిమ్మక్క చెరువు గుర్రపుడెక్కతో నిండిపోయి, ఒక చెరువులా కాకుండా మైదానంలా మారిపోయింది. దీనివల్ల నీటిలోని ఆక్సిజన్ తగ్గి చేపలు చనిపోవడమే కాకుండా, దానిపైన జీవనం సాగిస్తున్న వారికి వలలు వేయడానికి కూడా వీలు లేకుండా పోయింది. తమ జీవనోపాధి దెబ్బతిని, మత్స్యకారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ విషయంలో చాలాసార్లు అధికారులకు మొరపెట్టుకున్నా స్పందన లేకపోవడంతో, వారు ఈ విషయాన్ని నీలం మధు కి వివరించారు. వారి విన్నపాన్ని విన్న వెంటనే నీలం మధు ప్రభుత్వ నిధుల కోసం, అధికారుల కోసం వేచి చూస్తూ కాలయాపన చేయకుండా, తన సొంత నిధులతో యుద్ధ ప్రాతిపదికన గుర్రపుడెక్క తొలగింపు పనులను ప్రారంభించారు. గత అయిదు రోజుల నుండి జేసీబీ యంత్రాలను రంగంలోకి దించి చెరువును శుభ్రం చేయిస్తున్నారు.

తమ కష్టాన్ని గుర్తించి, సొంత ఖర్చుతో చెరువును పునరుద్ధరిస్తున్న నీలం మధు ఉదారతకు మత్స్యకారులు హర్షం వ్యక్తం చేశారు. చెరువు గుర్రపుడెక్క నుండి విముక్తి పొందుతుండటంతో, మళ్లీ తమ వలలకు చేపలు చిక్కుతాయని, తమ జీవనోపాధి ముందుకు సాగుతుందని తెలుపుతూ నీలం మధుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపి ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రోటోకాల్ చైర్మన్ ఆదిత్య రెడ్డి, ఎట్టయ్యా, వెంకటేష్, దేవరాజు, రవి, శ్రీశైలం, గణేష్, నరేందర్, యాదగిరి, లింగం, అర్జున, సాయిలు, మత్స్యకారులు, పటాన్చెరు పట్టణ వాసులు పాల్గొన్నారు.

# ఏకాగ్రత, ధ్యానంతో అద్భుత స్మరణాశక్తి

**అవధానం మానవ మేధస్సును బలపరిచే యజ్ఞం**

**నిరూపించిన జైన్ మహాఅవధానులు**

**జైన్ ఇంటర్నేషనల్ విద్యాపీట్ ఆధ్వర్యంలో హైదరాబాద్ 200వ 'మహా శతవధానం' దిగ్విజయం**

**హాజరైన హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ**



హైదరాబాద్, ఏప్రిల్ 05: మానవ మేధస్సు తలుచుకుంటే అసాధ్యమైనది ఏదీ లేదని, ఏకాగ్రత, ధ్యానంతో అనంతమైన స్మరణ శక్తిని సొంతం చేసుకోవచ్చని జైన్ మహాఅవధానులు నిరూపించారు. మహా శతవధానం కేవలం ప్రదర్శన మాత్రమే కాదని, అది మానవ మేధస్సుపై ఉన్న నమ్మకాన్ని బలపరిచే ఒక యజ్ఞమని పలువురు ప్రముఖులు అన్నారు. జైన్ ఇంటర్నేషనల్ విద్యాపీట్, హైదరాబాద్ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్, బాగ్ లింగం పల్లి ఆర్టీసీ కళ్యాణ మండపం ఆడిటోరియంలో నిర్వహించిన మహా శతవధానం కార్యక్రమం జైన్ మహాగురువులు, జైన సంఘం సభ్యులు, ప్రముఖుల సమక్షంలో అత్యంత వైభవంగా జరిగింది. జైన్ మహా అవధాని అభినందన చంద్రసాగర్, ఆయన శిష్యులు నమీ చందర్ సాగర్, నేమీ చంద్రసాగర్, హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ముఖ్య అతిథులుగా, గౌరవ అతిథులుగా సి.ఐ.ఎస్.ఎఫ్ డిప్యూటీ కమాండ్ ఆశిశ్ జైన్, తారక్ మెహతా కా ఉల్టా చెస్మా ప్రతినిధి సమయ్ షా (గోగి), గోలి, పాల్గొన్నారు.

**భారతీయ సంస్కృతికి నిదర్శనం: బండారు దత్తాత్రేయ**

హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ జ్యోతి ప్రజ్వలన చేసి అష్టావధాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో అవధాన విద్యకు ప్రత్యేక స్థానం ఉందని, కంప్యూటర్ల కంటే వేగంగా మానవ మెదడు పనిచేస్తుందని ఇక్కడి అవధానులు నిరూపించారన్నారు. అవధానం కేవలం ఆధ్యాత్మికతకే పరిమితం కాకుండా, విద్యార్థులు కూడా ఇటువంటి ఏకాగ్రతను అలవరచుకుంటే జీవితంలో గొప్ప శిఖరాలను అధిరోహిస్తారన్నారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం సమాజానికి ఎంతో మేలు చేస్తుందన్నారు. జైన్ సంప్రదాయం భారతీయ సంస్కృతికి అపూర్వమైన కొనియాడదగిన వారసత్వమన్నారు. శతవధానం వంటి కళలు మన ప్రాచీన విజ్ఞానాన్ని ప్రపంచానికి చాటుతాయన్నారు. హైదరాబాద్ నగరం సామరస్యం, సంస్కృతి కేంద్రంగా ఉన్నందుకు గర్వపడతానన్నారు. ఈ కార్యక్రమం ద్వారా యువతరం ఆధ్యాత్మిక జ్ఞానం సంపాదించి, దేశ సేవ చేయాలని కోరారు. జైన్ ఇంటర్నేషనల్ విద్యాపీట్ లాంటి సంస్థలు సమాజానికి మార్గదర్శకులు అని ప్రశంసించారు.

**శాంతి, ఏకాగ్రతే లక్ష్యం**
**: మహాఅవధాని అభినందన చంద్రసాగర్**

ఈ కార్యక్రమంలో ప్రధాన ఆకర్షణగా నిలిచిన జైన్ మహాఅవధాని అభినందన చంద్రసాగర్ తన అద్భుత జ్ఞాపకశక్తితో అందరినీ ఆశ్చర్యపరిచారు. వందలాది మంది జైన్ సంఘం సభ్యులు అడిగిన విభిన్నమైన ప్రశ్నలు, క్లిష్టమైన సంఖ్యలు, శ్లోకాలు, వస్తువుల వివరాలను ఒకే క్రమంలో గుర్తుంచుకుని, తిరిగి వాటిని యథాతథంగా వినిపించడం విశేషం. మహాఅవధాని అభినందన చంద్రసాగర్ శిష్యులు నమీ చంద్రసాగర్, నేమీ చంద్రసాగర్ కూడా తమ గురువుకు దీటుగా అవధానంలో పాల్గొని, ఆధునిక యుగంలోనూ ప్రాచీన అవధాన విద్య సజీవంగా ఉందని చాటి చెప్పారు. శతవధానం అనేది కేవలం ఒక కళ కాదు, ఇది జీవన విధానమన్నారు. జైన్ ధర్మం బోధించిన అహింస, సత్యం, అపరిగ్రహం వంటి సూత్రాలను జీవితంలో అమలు చేసుకోవాలంటే మేధా శక్తి, ఏకాగ్రత అత్యంత అవసరమన్నారు. జైన్ ఇంటర్నేషనల్ విద్యాపీట్ ఈ రకమైన కార్యక్రమాల ద్వారా భారతీయ సంస్కృతి వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు అందిస్తోందని అన్నారు. నేటి సోషల్ మీడియా యుగంలో విద్యార్థులు ఏకాగ్రత కోల్పోతున్నారని, జైన్ విద్యాపీఠం ద్వారా అటువంటి వారిలో మానసిక స్థిరత్వాన్ని పెంచేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. జైన్ ఇంటర్నేషనల్ విద్యాపీట్ ట్రస్టీ యోగేష్ గాంధీ మాట్లాడుతూ జైన్ సంప్రదాయంలో మేధా శక్తి, స్మృతి సామర్థ్యం, ఏకాగ్రతను ప్రదర్శించే అపూర్వ కళ 'శతవధానం'ను ప్రోత్సహించడం, యువతరంలో ఆధ్యాత్మిక విలువలు, సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడడం ఈ మహా శతవధాన్ లక్ష్యమన్నారు. జైన్ ధర్మాన్ని, శతవధాన కళను యువతరానికి అందించడం ఉద్దేశమన్నారు. సభా ప్రాంగణం అంతా 'మహాఅవధాని' నామస్మరణతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ముగింపులో అతిథులకు సన్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో జైన్ ఇంటర్నేషనల్ విద్యాపీఠ్ ట్రస్టీలు కైలాష్ బండారి, సీఏ విక్రమ్ శ్రీశ్రీమల్, అమిత్ వజవత్, హితేష్ జి ముథ, అంకిత్ చోరాదియా, ప్రతినిధులు ఆకాష్ గురూజీ, అక్షత్ జైనం, రిషబ్, అక్షిత్, ఆర్యన్ జైనం, ప్రానం తదితరులు పాల్గొన్నారు.



## మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్న ప్రేమ కుమార్

**– జనసేన పార్టీ కోఆర్డినేటర్ ముమ్మారెడ్డి ప్రేమ్‌కుమార్**

కూకట్ పల్లి: ఏప్రిల్ 5(వాయిస్ టుడే): సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కూకట్‌పల్లి నియోజకవర్గం గాయత్రీ నగర్ డివిజన్ పరిధిలోని వివేకానంద కాలనీలో నిర్వహించిన మజ్జిగ పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని జనసేన నాయకులు పవన్ నాయుడు, ప్రభాకర్ సమన్వయంతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సైబరాబాద్ మున్సిపల్ జనసేన పార్టీ కోఆర్డినేటర్ ముమ్మారెడ్డి ప్రేమమ్ కుమార్ విచ్చేసి మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం నిర్వాహకులు ప్రేమ్ కుమార్ ను శాలువాతో సత్కరించి గౌరవించారు. ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ, వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రజల కోసం ఎల్లప్పుడూ సేవ చేయడమే జనసేన పార్టీ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు జల్లా రవి, తుంగల రామారావు, సూర్యనారాయణ, అడ్డాల వీరబాబు, ప్రసాద్, రామ్, గౌతమ్ పాల్గొన్నారు. వీర మహిళలు లక్ష్మి, వరమ్మతో పాటు కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ మజ్జిగ పంపిణీ కార్యక్రమం స్థానిక ప్రజల్లో విశేష స్పందన పొందింది.

## మూసాపేట సర్కిల్ పరిధిలో ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**-- కాంగ్రెస్ పార్టీ బి-బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు**



కూకట్ పల్లి; ఏప్రిల్ 5(వాయిస్ టుడే): స్వాతంత్ర్య సమరయోధుడు, అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా మూసాపేట్ డివిజన్‌లో ఘనంగా నివాళులు అర్పించారు. గురూజాల రమేష్, గురూజాల బాలకృష్ణ ఆహ్వానం మేరకు గూడ్స్ షెడ్ రోడ్డు లోని రాయల్ ఫంక్షన్ హాల్ ఎదుట ఉన్న బాబూజీ విగ్రహానికి కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బి-బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు ముఖ్య అతిథిగా విచ్చేసి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తూము ఎల్లారావు, ఎన్ఎస్ నారాయణ, సప్పిడి భాస్కర్, ఎండీ మోసిన్, తూము భరత్, రఘుపతి రెడ్డి, జోజమ్మ, బండి సుధ, నర్సింగ్, ఈశ్వర్, నయీమ్ పాషా, సుకన్య, కర్రెమ్మ, జయమ్మ తదితరులు పాల్గొన్నారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై బాబూజీకి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తూము వేణు విగ్రహం వద్ద నిర్వాహకులతో కలిసి పేదలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం దళితులు, అణగారిన వర్గాలు, పేదల అభ్యున్నతికి తీసు కుంటున్న చారిత్రాత్మక నిర్ణయాలు రాష్ట్రంలో సామాజిక న్యాయానికి బలమైన పునాది వేస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం మొత్తం ప్రాంతంలో ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగి, బాబూజీ ఆశయాలను కొనసాగించాలని పాల్గొన్న వారు సంకల్పం వ్యక్తం చేశారు.

# మహనీయుల అడుగుజాడల్లో నడుస్తూ దేశ అభివృద్ధికి నేటి యువత కృషి చేయాలి

**- భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. (వాయిస్ టుడే ప్రతినిధి):– మహనీయుల ఆశయాలను మనమంతా ముందుకు తీసుకుని వెళ్లాలని భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం బాబు జగ్జీవన్ రాం చౌరస్తా, ప్రిన్స్ కార్నర్, రైతు బజారు ఎదురుగా, భువనగిరి పట్టణములో ని డా. బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకల సందర్భంగా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం లో భువనగిరి ఏమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,స్థానిక సంస్థ ల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు సమర్పించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు అనిల్ కుమార్ రెడ్డి మాట్లడుతూ బాబు జగ్జీవన్ రామ్ చేసిన సంస్కరణలు అనిర్వచనీయం అన్నారు. జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని అన్నారు.ఏప్రిల్ నెల అంటే మహనీయుల మాసం అని,ప్రతి సంవత్సరం బాబు జగజ్జీవన్ రామ్, జ్యోతి భాపూలే, అంబేద్కర్ వంటి మహనీయుల జయంతి ఉత్సవాలు జరుపుకుంటామన్నారు. దళితులకు సమాన అవకాశాలు కల్పించిన ఘనత బాబు జగజ్జీవన్ రామ్ అని అన్నారు.



బాబు జగ్జీవన్ రామ్ సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని పోరాటం చేశారని, సంఘసంస్కర్తగా, స్వాతంత్ర సమరయోధుడిగా, గొప్ప పరిపాలన దక్షుడిగా భిన్న వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేశారని తెలిపారు. దేశానికి మూడు దశాబ్దాల పాటు కేంద్ర మంత్రిగా, ఉప ప్రధానిగా సేవలు అందించిన గొప్ప మేధావి అని, నేటి తరానికి ఆదర్శనీయులని అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు మాట్లాడుతూ బాబూ జగ్జీవన్ రాం ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ప్రత్యేకించి యువతరం, విద్యార్థుల్లో స్ఫూర్తిని పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. దేశ భవిష్యత్తు కోసం,బడుగు, బలహీన వర్గాల ప్రజలకు జగ్జీవన్ రాం అందించిన సేవలు ప్రతి ఒక్కరికి ఆదర్శమని అన్నారు.రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి మాట్లడుతూ 1971 యుద్ధ సమయంలో రక్షణ శాఖ మంత్రి గా పని చేశారని తెలిపారు. మన రాజ్యాంగం కల్పించిన అవకాశం మేరకే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని అన్నారు.

డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ నిరుపేదల ఆకలి తీర్చేందుకు వ్యవసాయ శాఖ మంత్రిగా హరిత విప్లవాన్ని ప్రోత్సహించారని, అన్ని వర్గాల అభ్యున్నతికి ఆయన కృషి చేశారని తెలిపారు. రాజ్యాంగ సవరణ లో అణగారిన వర్గాలకు న్యాయం చేస్తూ అనేక మార్పులను జగ్జీవన్ రావ్ తీసుకొని వచ్చారని ఆయన తెలిపారు. వివిధ ఎస్సీ సంఘాల నాయకులు, ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు,డా. బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి,జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి సాహితీ,మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీ వాణి రవికుమార్,వైస్ చైర్మన్ మంజుల, గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తీ, మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు, షెడ్యూల్డ్ కులముల సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, సభ్యులు,వివిధ ఎస్సీ సంఘాల నాయకులు, ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## భక్తులతో కిటకిటలాడిన శ్రీ సిద్ధి గణపతి దేవస్థానం



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : ఇస్త్రాపూర్ మున్సిపాలిటీ పరిధిలో రుద్రారం శ్రీ గణేష్ గడ్డ సిద్ధి గణపతి దేవస్థానంలో నేడు సంకష్టహర చతుర్దశి పురస్కరించుకుని ఉదయం వివిధ పంచామృత నల్ల ద్రాక్షలతో అభిషేకం సింధూర వర్ణంతో ప్రత్యేక దర్శనమిస్తున్న శ్రీ సిద్ధి గణపతి ఉదయం నుండి భక్తులతో కిటకిటలాడిన శ్రీ సిద్ధి గణపతి దేవస్థానం అనంతరం దేవాలయం కు వచ్చే భక్తులకు బస్టాండు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించిన చైర్మన్ హరి ప్రసాద్ రెడ్డి, ఈవో లావణ్య, దేవస్థాన కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించారు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా త్రాగునీరు ఏర్పాటు చేస్తున్నామని మరియు ముఖ్యంగా దేవస్థానంలో నిత్య అన్నదాన కార్యక్రమాలు వివిధ సంస్కృతి సాంప్రదాయ భజన మండలి సంకీర్తనలతో కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ హరి ప్రసాద్ రెడ్డి, పాలకమండలి సభ్యులు, ఈవో లావణ్య జూనియర్ అసిస్టెంట్ ఈశ్వర్, ఆలయ సిబ్బంది, అర్చకులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



## భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణికి ఘన సన్మానం చేసిన భువనగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నిసంగి విద్యాసాగర్ రావు

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో..( వాయిస్ టుడే ప్రతినిధి):– భువనగిరి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, భువనగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు.. సీనియర్ న్యాయవాది..నిసంగి విద్యా సాగర్... భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవి కుమార్ కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవి కుమారులు వారు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్,పచ్చల జగన్, పిట్టల బాల్ రాజు డాకూరి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## సమతా మూర్తి జగ్జీవన్ రామ్

**– సయ్యద్ గౌస్ అలీ. తార్నాక సిపిఐ కార్యదర్శి.**



నాచారం (వాయిస్ టుడే):దేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతి వేడుకలను ఆదివారం శాంతినగర్ లో ఘనంగా నిర్వహించారు. తార్నాక డివిజన్ సిపిఐ కార్యదర్శి సయ్యద్ గౌస్ నేతృత్వంలో పలువురు నాయకులు పాల్గొని జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. స్వాతంత్ర సమరయోధుడిగా ఉప ప్రధానిగా దేశానికి ఆయన అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎం. దయాకర్, కృష్ణమూర్తి, రామచందర్, ఉమర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



## జగ్జీవన్ రామ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తాం

నాచారం (వాయిస్ టుడే):మచ్చలేని నాయకుడిగా భారత దేశ రాజకీయాల్లో వెలుగొందిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని జయంతి ఉత్సవ నిర్వాహకులు ముత్యాల గీతా దయాకర్, కుమార్ షాను తెలిపారు. ఈ మేరకు ఆదివారం శాంతినగర్ యూత్ అసోసియేషన్, ఆర్యనగర్ యూత్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతి వేడుకలను సమత దివస్ పేరుతో పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులకు బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్, మాజీ డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ ఆదం విజయ్ కుమార్,రమేష్, విజయ్ కుమార్, వివిధ పార్టీల నాయకులు, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు. దేశ ఉప ప్రధానిగా దళితుల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా పలువురు నేతలు కొనియాడారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన అతిథులను ఘనంగా సత్కరించారు.



## అన్నదానం... మహాదానం

### భజరంగ్ సేన రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.ఆర్.లక్ష్మణ్ రావు

హైదరాబాద్, ఏప్రిల్ 05: అన్నదానం మహాదానమని భజరంగ్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.ఆర్.లక్ష్మణ్ రావు అన్నారు. అన్నదానానికి మించిన దానం మరొకటి లేదని ఆయన పేర్కొన్నారు. ఆదివారం కాచిగూడ, నింబోలిఅడ్డ కుమార్ థియేటర్ సమీపంలో లక్ష దేతార్ సేవా సమితి ఆధ్వర్యంలో పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఒక్కరూ తమకు ఉన్నదాంట్లో పేదలకు అన్నదానం చేసి వారి ఆకలి తీర్చాలని ఆయన సూచించారు. "మానవ సేవయే మాధవ సేవ" అనే స్ఫూర్తితో ఈ సంస్థ ఆకలితో ఉన్నవారికి, నిరుపేదలకు అన్నదానం చేసేందుకు నిరంతరం కృషి చేస్తోంది. గత రెండున్నర సంవత్సరాలుగా, ఈ సమితి అంకితభావంతో, నిరంతర సేవా కార్యక్రమాలతో ఈ లక్ష్యాన్ని చురుకుగా ముందుకు తీసుకువెళ్తోంది. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు సందీప్ గుప్తా మాట్లాడుతూ.. తమ సంస్థ ప్రతి నెలా రెండుసార్లు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని, ప్రస్తుతం కాచిగూడ రైల్వే స్టేషన్ సమీపంలో సుమారు 600 మంది పేదలకు ఆహార సహాయం అందిస్తోందని తెలిపారు. ఎన్. ఆర్. లక్ష్మణ రావు సంస్థ చేస్తున్న కృషిని అభినందించి, లబ్ధిదారులకు ఆహారం, మజ్జిగ పంపిణీ చేసి కార్యక్రమానికి తోడ్పడ్డారు. ఈ కార్యక్రమంలో బిపిన్ ఒబెరాయ్, రాజ్ కుమార్ శర్మ, విజయ్, ఇంకా పలువురు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## బాబు జగ్జీవన్ రావ్ లక్ష్య సాధన కోసం పనిచేయాలి

### హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మంగళ పెల్లి హుస్సేన్

తొర్రూర్ ఏప్రిల్ 05 (వాయిస్ టుడే) : తొర్రూరు డివిజన్ లో ఆదివారం నాడు పరిధిలోని స్థానిక మున్సిపల్ కేంద్రం మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు ఉదయం 119 బాబు జగ్జీవన్ రావ్ జయంతి సందర్భంగా పూలమాలు వేసి నివాళులర్పించిన హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మంగళ పెల్లి హుస్సేన్. శ్రీనివాసు. వీరాస్వామి. ఘన నివాళులర్పించారు. సందర్భంగా డాక్టర్ మంగళ పెల్లి హుస్సేన్ మాట్లాడుతూ. పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వతంత్ర సమరయోధుడు హక్కుల పోరాట యోధుడు నిరంతరం శ్రమ చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు.



## ఘనంగా బాబు జగ్జీవన్ రావు జయంతి

వాయిస్ టుడే తొర్రూర్ ఏప్రిల్ 5: స్వతంత్ర సమరయోధుడు, మాజీ భారత ఉప ప్రధాని జగ్జీవన్ రావు జయంతి ఘనంగా నిర్వహించారు. తొర్రూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మడిపల్లి గ్రామ మాజీ ఎంపీటీసీ జక్కా మహబూబ్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనగారిన వర్గాలకు ఆశా కిరణం ,సామాజిక పోరాటాలకు మార్గదర్శకం ,సమానత్వం కోసం పాటుపడిన నాయకత్వం, ప్రజా ప్రతినిధిగా చేసిన సేవ ఆదర్శనీయం. స్వతంత్ర సమరయోధుడు, సంఘసంస్కర్త ,మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా వారికి నివాళులు అర్పించి వారి ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నలుగురి రామలింగం, ఉపసర్పంచ్ కొండం మధుశా ఉపేందర్ రెడ్డి,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెన్నశీ సోమిరెడ్డి, వార్డు సభ్యులు బాల్య రజి...




## హెచ్ఎఫ్ఎం చర్చ్‌లో ఈస్టర్ వేడుకలు

తొర్రూరు, ఏప్రిల్ 5 వాయిస్ టుడే : ప్రపంచ శాంతిని ఆకాంక్షిస్తూ క్రైస్తవ సోదరులు ఎంతో ఘనంగా , సాంప్రదాయబద్ధంగా నిర్వహించుకునే ఈస్టర్ పర్వదిన వేడుకలను ఆదివారం ఉదయం 6 గంటల నుండి 9గంటల వరకు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిప్రసాద్ నగర్ కాలనీ, నర్సంపేటరోడ్ లో ఉన్న హెచ్ఎఫ్ఎం చర్చ్ లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా యేసుక్రీస్తు పునరుద్ధాన పండుగ ఆరాధన జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘ కాపరి, చర్చ్ వ్యవస్థాపకులు బిషప్ జీవీ ఇశ్రాయేలు దైవ సందేశం అందించారు. సంఘంలోఉన్న విశ్వాసులు ప్రత్యేక క్రీస్తు పునరుద్దానపు గీతములను ఆలపిచారు. పరిశుద్ధ గ్రంథములోని క్రీస్తు పునరుద్దానము యొక్క లేఖనములను ధ్యానిస్తూ సర్వలోక మానవాళికి నిత్యజీవమును అనుగ్రహించుటకు ఆయన తిరిగి మృత్యుంజయుడై ఆయనయందు విశ్వాసముంచిన వారికి కూడా పునరుద్దానము నిత్య జీవము కలుగుతుందని ప్రభువు మాటలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ విశ్వాసులు, పురుషులు, స్త్రీలు ,పిల్లలు పాల్గొన్నారని సంఘ కాపరి బిషప్ జీవి ఇశ్రాయేలు తెలిపారు.

# వడగండ్ల వాన.. అన్నదాతకు కన్నీటి జాన!

### రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రకృతి ప్రకోపం: నేలపాలైన వరి పంట

### చేతికొచ్చిన గ్రాసం రాళ్లపాలైందని రైతు రోదన..

### ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకోలు



కోనరావుపేట ,ఏప్రిల్ 5 (వాయిస్ టుడే): అతడు ఆకాశం వైపు ఆశగా చూశాడు.. కాలం కరుణిస్తే కష్టాలు తీరుతాయని నమ్మాడు. తీరా కోతకు వచ్చిన పంటను చూసి మురిసిపోయే లోపే, ప్రకృతి కన్నెర్ర చేసింది. నిమిషాల వ్యవధిలో విరుచుకుపడిన వడగండ్ల వాన, ఆ అన్నదాత ఆశలను బుగ్గిపాలు చేసింది. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మరిమడ్ల గ్రామంలో సోమవారం కురిసిన అకాల వర్షం బీభత్సాన్ని సృష్టించింది. మరిమడ్ల గ్రామానికి చెందిన సగ్గుపట్ల వసంత, అక్కెనపెల్లి రమేష్, కుమ్మరి అధిబాబు, రాజా మల్లేశం, కుమ్మరి దిలీప్, కుమ్మరి రాజు, బైరీ మల్లేశం, పెద్ద మొండయ్య, అక్కెనపెల్లి మైసయ్య, అక్కెనపెల్లి చంద్రయ్య, బోల్లం శ్రీనివాస్, గోవర్ధన్ వంటి వందలాది మంది రైతులు ఈ ఏడాది ఎంతో కష్టపడి వరి సాగు చేశారు. గింజ గింజకూ ప్రాణం పోసి, కంటికి రెప్పలా కాపాడుకున్న పంట, కోత దశలో ఉండగా రాళ్ల వాన రూపంలో మృత్యువు ముంచెత్తింది. గింజలన్నీ రాలిపోయి కేవలం గడ్డి మిగలడంతో రైతులు పొలం గట్లపైనే కూలబడి కన్నీరుమున్నీరవుతున్నారు.

**అప్పుల ఊబిలో రైతు:**

"బిడ్డల పెళ్లిళ్లు చేయాలన్నా, చేసిన అప్పులు తీరాలన్నా ఈ పంటే మాకు ఆధారం. ఇప్పుడు ఆ దేవుడు మమ్మల్ని రోడ్డున పడేశాడు" అంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో దాదాపు 80 శాతం మంది రైతుల పరిస్థితి ఇదే విధంగా ఉంది. ఎండనక, వాననక రెక్కలు ముక్కలు చేసుకుంటే, చివరకు మిగిలింది కన్నీరేనని వారు వాపోతున్నారు. పంట నష్టాన్ని చూసి రైతులు విలపిస్తున్న తీరు బాటసారులను సైతం కలచివేస్తోంది.

తమ కష్టాన్ని రాళ్ల వాన పాలు చేసిందని, ఇప్పుడు ఆత్మహత్యలే శరణ్యమని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం తక్షణమే స్పందించి, క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని అంచనా వేయాలని కోరుతున్నారు. యుద్ధ ప్రాతిపదికన నష్టపరిహారం అందించి, కన్నీరు పెడుతున్న అన్నదాతలను ఆదుకోవాలని వేడుకుంటున్నారు .

## బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



కొనరావుపేట, ఏప్రిల్ 05( వాయిస్ టుడే): మండల పరిధిలోని గోవిందరావుపేట తండాలో భారత మాజీ ఉపప్రధాని, నవభారత నిర్మాణ శిల్పి బాబూ జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలను ఆదివారం నిర్వహించారు. స్థానిక సర్పంచ్ తిరుపతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ తిరుపతి మాట్లాడుతూ.. దేశ పురోభివృద్ధిలో బాబూ జగ్జీవన్ రామ్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. భారత రాజకీయాల్లో 'బాబుజీ'గా పిలవబడే ఆయన, అణగారిన వర్గాల అభ్యున్నతికి, కార్మికుల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేశారని గుర్తు చేశారు. ముఖ్యంగా దేశానికి రక్షణ మంత్రిగా, వ్యవసాయ శాఖ మంత్రిగా ఆయన అందించిన సేవలు మరువలేనివని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్,శ్రీనివాస్ వార్డు సభ్యులు,తిరుపతి, సరిత అఖిల్, సిరి వెంకటేష్ గ్రామ పంచాయతీ సిబ్బంధి, నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



## హుజూరాబాద్ డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా గ్రామాల ఐక్య నిరసన

### - దీక్షకు ప్రజల మద్దతు

హుజురాబాద్ ఏప్రిల్ 5 (వాయిస్ టుడే): హుజూరాబాద్‌లో డంపింగ్ యార్డ్ ఏర్పాటు నిర్ణయానికి వ్యతిరేకంగా రాంపూర్, రంగాపూర్, కందుగుల, ధర్మరాజుపల్లి మరియు జూపాక సిర్సపల్లి,రాజపల్లి గ్రామాల ప్రజలు స్వచ్ఛందంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు డంపింగ్ యార్డ్ వల్ల పంటలు, చెరువులు, భూగర్భ జలాలు మరియు ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు. హుజూరాబాద్ ప్రజల జీవన ప్రమాణాలు దెబ్బతినేలా చేసే ఈ నిర్ణయాన్ని వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే, ఈ నెల 7, 8 తేదీలలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మరియు జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న నిరాహార దీక్షకు గ్రామాల ప్రజలందరూ స్వచ్ఛందంగా పెద్ద సంఖ్యలో పాల్గొంటామని ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల అభిప్రాయాలను ప్రభుత్వం గౌరవించి హుజూరాబాద్‌లో డంపింగ్ యార్డ్ ఏర్పాటు నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజలతో కలిసి చివరి వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, వార్డు మెంబర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## అకాల వర్షాలతో దెబ్బతిన్న పంటలను పరిశీలించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

కోనరావుపేట,ఏప్రిల్ 05, (వాయిస్ టుడే): రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న అకాల వర్షాలు అన్నదాతలను నిలువునా ముంచాయి. గతరాత్రి కురిసిన భారీ వర్షం కారణంగా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని కోనరావుపేట మండలం, మరిమడ్ల గ్రామంలో పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు ఆదివారం క్షేత్రస్థాయిలో పర్యటించి, నష్టపోయిన పంటలను స్వయంగా పరిశీలించారు. పొలాల్లోనే ఉండిపోయిన ధాన్యం, దెబ్బతిన్న తోటలను చూసి రైతులు ఆవేదన వ్యక్తం చేయగా, ఆది శ్రీనివాస్ గారు వారిని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రైతన్నలారా అధైర్య పడవద్దు, ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది" అని హామీ ఇచ్చారు.పంట నష్టంపై జిల్లా అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించిన ఆయన, క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయి అంచనాలను సిద్ధం చేయాలని ఆదేశించారు.




## జమ్మికుంటలో ఘనంగా బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

జమ్మికుంట ఏప్రిల్ 5 (వాయిస్ టుడే): జమ్మికుంట కరెంట్ ఫ్యూస్ ఆఫ్ కాల్ కార్యాలయం లో ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు, భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతిని ఉద్యోగులు జరుపుకున్నారు. హక్కుల కొరకు బిక్షమెత్తకండి పోరాడి సాధించుకోండి అన్నాడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్. భారతదేశ తొలి దళిత ఉప ప్రధాని, ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు, అని ఉద్యోగులు మరొకసారి బాబు జగ్జీవన్ రామ్ సేవలు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ గుల్లి రవీందర్, పెల్లి సాంబయ్య, మహేష్ రవి, గంగారపు రాజయ్య, మద్దూర్ శ్రీనివాస్, నేరెళ్ల పవన్ కుమార్, బిల్ కలెక్టర్ శ్రీపతి రమేష్, వాసాల రామచందర్, గుత్తి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## రామవరప్పాడులో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు

కృష్ణా జిల్లా-గన్నవరం(వాయిస్ టుడే): భారత మాజీ ఉప ప్రధానమంత్రి బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా రామవరప్పాడు రింగ్ వద్ద ఘనంగా నివాళి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, జిల్లా కలెక్టర్ లక్ష్మీశా పుష్పమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ, భారత రాజకీయాల్లో బాబు జగ్జీవన్ రామ్ పాత్ర అజరామరమని కొనియాడారు. వెనుకబడిన వర్గం నుంచి వచ్చి, ఎన్నో సామాజిక అడ్డంకులను అధిగమించి దేశ ఉప ప్రధానిగా ఎదిగిన ఆయన జీవితం అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. ఆనాటి రాజకీయ పరిస్థితుల వల్ల ఆయనకు బలం నిరూపించుకునే అవకాశం లభించలేదని, లేకపోతే దేశ ప్రధానిగా సేవలందించే అవకాశం ఉండేదని తెలిపారు. చరిత్రలో ఆయనకు కొంత అన్యాయం జరిగినప్పటికీ, ఆయన సేవలు చిరస్మరణీయమని అన్నారు. జిల్లా కలెక్టర్ లక్ష్మీశా మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను ఆచరణలో పెట్టడమే ఆయనకు నిజమైన నివాళి అని పేర్కొన్నారు. వెనుకబడిన వర్గం నుంచి వచ్చిన వ్యక్తి ఉన్నత శిఖరాలను అధిరోహించడం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ఎన్టీఆర్ జిల్లాలో సామాజిక న్యాయం సాధనకు కట్టుబడి ఉన్నామని, ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ చేరేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్య, ఆరోగ్యం, రాజకీయ ప్రాతినిధ్యం వంటి రంగాల్లో వెనుకబడిన వర్గాలను ప్రోత్సహిస్తూ 'స్వర్ణాంధ్ర' మరియు 'వికసిత భారత్' లక్ష్యాల సాధనకు కృషి చేస్తామని, జిల్లా అభివృద్ధికి నిరంతరం కట్టుబడి ఉంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## యువత, విద్యార్థులకు క్రికెట్ బ్యాట్ల పంపిణీ కార్యక్రమం

సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా ఏప్రిల్–05 వాయిస్ టుడే : సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామం వేసవి కాలం లో యువత ,పిల్లలకి ఉపయోగకరం గా ఉండాలని కాట్నపల్లి యువ నాయకులు తాళ్లపల్లి మనోజ్ గౌడ్ వేసవి కాలం లో యువత, పిల్లలు మొబైల్ ఫోన్ల పైన కాకుండా ఆటలపైన దృష్టి పెట్టాలని ఊరు లో ఉన్న అన్ని కాలనీల యూత్ కి క్రికెట్ బ్యాట్స్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మనోజ్ గౌడ్, మాట్లాడుతూ నేటి యువత క్రీడలకు దూరం అవుతున్నారని వారికి మొబైల్ ఫోన్ల పైన దృష్టి ఎక్కువ ఉండటం వలన చెడు వ్యసనాలకు గురి అవుతున్నారని యువత వ్యసనాలకు దూరం ఉండాలని గ్రామీణ క్రీడలకి దగ్గర అవ్వాలని వారి కోసం ఎలాంటి సహాయ సహకారాలు చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో కాట్నపల్లి యువత, స్కూల్ పిల్లలు తదితరులు పాల్గొన్నారు..



## ఘనంగా దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

సైదాపూర్:(వాయిస్ టుడే): సైదాపూర్ మండల కేంద్రములోని ఆదివారం కొత్త బస్టాండ్ ఆవరణలో,భారత స్వాతంత్ర్య సమరయోధులు,భారతదేశ మాజీ ఉపప్రధాని డాక్టర్ జగ్జీవన్ రామ్ 119వ జయంతిని అఖిలపక్షం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులార్పించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దళిత నాయకులు మరియు అగ్రగణ్యుడైన రాజకీయ నాయకుడు బాబూజీగా ప్రసిద్ధి చెందిన ఆయన, 30 ఏళ్లకు పైగా కేంద్ర మంత్రిగా పనిచేశారు. సామాజిక సమానత్వం,దళితుల హక్కులు మరియు దేశ నిర్మాణంలో ముఖ్యంగా హరిత విప్లవం,రక్షణ రంగం కీలక పాత్ర పోషించినటువంటి గొప్ప నాయకున్ని ఆదర్శంగా తీసుకోవాలని,ఆయన అడుగుజాడల్లో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు మొలుగూరి హరికృష్ణ,మాజీ సైదాపూర్ మాజీ మండల ఎం పీ పీ పొడిశెట్టి వెంకట్రాజం,మాజీ ఎం పీ టీ సీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మిట్టపల్లి కిష్టయ్య,సామజిక నాయకులు గాదెపాక అశోక్, మాజీ సర్పంచ్ బత్తుల లక్ష్మీ నారాయణ, మాజీ ఎం పీ టీ సీ మండల కొమురయ్య,ఐ కే పీ సీ సీ ఉప్పుల దేవేందర్, గొల్లపెల్లి శ్రీనివాస్, భూక్యా చంద్ర నాయక్, బత్తుల నారాయణ,సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## బుద్ధవనం ప్రశాంత నిలయం

### యాదాద్రి ఎస్ పి అక్షన్ష్ యాదవ్

నాగార్జునసాగర్, ఏప్రిల్,5 : (వాయిస్ టుడే): నాగార్జునసాగర్‌లో తెలంగాణ టూరిజం నిర్మించిన బుద్ధవనం ప్రశాంత నిలయమని యాదాద్రి భువనగిరి జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ అక్షన్ష్ యాదవ్ అన్నారు. శనివారం రాత్రి ఆయన బుద్ధవనాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా బుద్ధ వనములోని మహాస్తూపం ధ్యాన మందిరంలో బుద్ధ జ్యోతులు వెలిగించిన అనంతరం కొద్దిసేపు ధ్యానం చేశారు. వీరికి బుద్ధవనం ఎస్టేట్ మేనేజర్ రవిచంద్ర బుద్ధవనం కండువాలతో, బ్రోచర్లతో సత్కరించారు, బుద్ధ వనములోని సమావేశ మందిరంలో బుద్ధ వనం విశేషాలు తెలిపే లఘు చిత్రాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి ఎస్పీ అక్షన్ష్ యాదవ్ మాట్లాడుతూ బుద్ధవనం మహా అద్భుతంగా ఉందన్నారు.



## ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

- దేశానికి విశేష సేవలు అందించారు.
- వారి ఆలోచనలు దేశ అభివృద్ధికి పునాదులు అయ్యాయి.
- జయంతి వేడుకల్లో పాల్గొన్న హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్.

హుజురాబాద్ ఏప్రిల్ 5 (వాయిస్ టుడే): దేశంలో సామాజిక న్యాయం అందరికి అందేలా కొట్లాడిన వ్యక్తి బాబు జగ్ జీవన్ రామ్ అని,దేశ రక్షణ,కార్మిక,వ్యవసాయ రంగంలో,తొలి ఉప ప్రధానిగా విశిష్ట సేవలు అందించారని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. ఆదివారం నాడు జగ్ జీవన్ రామ్ జయంతి సందర్భంగా హుజురాబాద్ పట్టణంలోని సైదాపూర్ క్రాస్ రోడ్డు గల ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం అనంతరం మన స్వయంపాలనలో దేశ ప్రగతిలో పాలుపంచుకున్నారనీ,వారి ఆశయాలను కొనసాగిస్తూ తెలంగాణ ప్రభుత్వం వారి బాటలో నడుస్తూ రాష్ట్ర ప్రగతిని కాంక్షిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని,కౌన్సిలర్లు,నిర్వాహకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## అపర భద్రాద్రిలో రాములోరిని దర్శించుకున్న ఎమ్మెల్యే గండ్ర

### ఘన స్వాగతం పలికిన అర్చకులు, దేవస్థానం చైర్మెన్ ఇంగిలే రామారావు



ఇల్లందకుంట ఏప్రిల్ 5 (వాయిస్ టుడే): అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణరావు దర్శించు కున్నారు, బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం శ్రీ సీతారామచంద్ర స్వామిని దర్శించుకోవడానికి వచ్చిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కు ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది పూర్ణకుంభమేళ తాళాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఇల్లందకుంట దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు శాలువాతో సన్మానం చేసి దేవుని చిత్రపటాన్ని బహుకరించి సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పూర్వ కాలము నుండి పేరు ప్రఖ్యాతలు పొందిన శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానికి రావడం ఆనందంగా ఉందని అన్నారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు పరమేష్ కిరణ్, రాజేందర్, గోపాల్, కిషన్,శ్రీనివాస్, మల్లేష్,రామ్ రెడ్డి నగేష్ మాజీ ఎంపిటిసి రామ్ స్వరన్ రెడ్డి యూత్ కాంగ్రెస్ నాయకులు మహేష్ కిరణ్,టేకుమట్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సతీష్,అభి తదితరులు పాల్గొన్నారు.



## ముదిగొండలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

### దేశాభివృద్ధిలో జగ్జీవన్ రామ్ చేసిన కృషి ఎనలేనిది : రెవిన్యూ ఇన్స్పెక్టర్ జానిమియా

ముదిగొండ ఏప్రిల్ 05 వాయిస్ టుడే : భారత మాజీ ఉపప్రధాని, స్వాతంత్ర్య సమరయోధుడు బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ముదిగొండ మండల కేంద్రంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం మరియు మండల పరిషత్ కార్యాలయాల్లో ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి అధికారులు, సిబ్బంది ఘన నివాళులర్పించారు.తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ (ఆర్ఐ) జానిమియా పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలు సమర్పించి అంజలి ఘటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, దేశాభివృద్ధిలో జగ్జీవన్ రామ్ చేసిన కృషి అనన్యసామాన్యమని కొనియాడారు.

## నర్సాపూర్ మెదక్ అసెంబ్లీ నియోజకవర్గం బి ఎల్ వోగా గాలిఅనిల్ కుమార్ నియామకం



నర్సాపూర్ : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాలి అనిల్ కుమార్ కు ఆ పార్టీ అధిష్టానం కీలక బాధ్యతలు అప్పగించారు నర్సాపూర్ మెదక్ అసెంబ్లీ నియోజకవర్గాల బూతు లెవెల్ కోఆర్డినేటర్ గా లి అనిల్ కుమార్ ను నియమిస్తూ తెలంగాణ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు సీనియర్ కాంగ్రెస్ నాయకులు గాలి అనిల్ కుమార్ కు గట్టిపట్టున్న మెదక్ నర్సాపూర్ వ్యక్తిగా గుర్తించి ఈ బాధ్యతను అప్పగించారు ఈ సందర్భంగా నర్సాపూర్ మెదక్ అసెంబ్లీ నియోజకవర్గం బిఎన్ఓ గా నూతనంగా ఎన్నికైన గాలి అనిల్ కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి అధిష్టానం ఈ బాధ్యత అప్పగించినందుకు పార్టీని మరింత ముందుకు తీసుకెళ్తానని ఆయన తెలిపారు

## దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి



నర్సాపూర్ : స్వాతంత్ర సమరయోధుడు సామాజిక న్యాయం కోసం అలుపెరుగని పోరాటం చేసిన ఘనుడు దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి హత్నూర లోని ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రావ్ జయంతి పురస్కరించుకొని ఆయన చేసిన సేవలు గుర్తు చేశారు ఆయన ఆశయా లను కొనసాగిద్దాం అంటూ నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు జగ్జీవన్ రావు అభిమానులు పాల్గొన్నారు



## ప్రజల మనసులు గెలుచుకున్న సర్పంచ్ భూమేష్ కుమార్‌కు ఆత్మీయ సత్కారం

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా ఏప్రిల్–05 వాయిస్ టుడే : కరీంనగర్ పద్మశాలి ఫంక్షన్ హాల్ లో ఆదివారం జరిగిన ఉమ్మడి జిల్లా పద్మశాలి ఆత్మీయ సన్మాన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా ఐతరాజ్ పల్లి నూతన సర్పంచ్ దీకొండ భూమేష్ కుమార్ కు ఆల్ ఇండియా పద్మశాలి సంఘం అధ్యక్షుడు కందగట్ల స్వామి చేతుల మీదుగా సర్పంచ్ కు ఘనంగా సన్మానం చేసి మెమొంటో ను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెతుకు సత్యం, పూసాల భక్త మార్కండేయ దేవాలయ కమిటీ చైర్మన్ వలస నీలయ్య, మాజీ ఎంపీపీలు, వాసాల రమేష్ వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.




## ప్రేమ సేవా గుణం ఏసుక్రీస్తు బోధనలు

### మధు యాష్కిగౌడ్

ఎల్బీనగర్ ఏప్రిల్ 5( వాయిస్ టుడే ) ఎల్బీనగర్ రాక్ హిల్స్ కాలనీలోని యూనివర్సల్ బాప్టిస్ట్ చర్చిలో జరిగిన ఈస్టర్ వేడుకల్లో టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పాస్టర్లు ఆశీర్వాదం అందించారు. అనంతరం మధుయాష్కీ మాట్లాడుతూ.. సమాజంలో మానవత్వం, ప్రేమ, ఎదుటివారిని ఆదుకునే సేవా గుణాన్ని ఏసుక్రీస్తు బోధించారని పేర్కొన్నారు. భారత రాజ్యాంగం అన్ని మతాల ప్రజలకు సమాన హక్కులు హక్కులు కల్పించిందన్నారు. కానీ కొందరి విద్వేష రాజకీయాలతో మతాల మధ్య, ప్రజల మధ్య వైశ్యమాలు పెంచాలని చూస్తున్నారన్నారు. అన్ని మతాలను గౌరవించే సెక్యులర్ విధానం కాంగ్రెస్ పార్టీదన్నారు. సమాజంలో విద్వేషాన్ని వీడి.. ప్రేమ, సోదర భావం పెంపొందించాలన్న లక్ష్యంతో రాహుల్ గాంధీ కృషి చేస్తున్నారని వివరించారు. తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం కూడా అన్ని మతాలను గౌరవిస్తూ ప్రజా సంక్షేమాన్ని కొనసాగిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో చర్చి ప్రెసిడెంట్ ఆర్. గిడియన్ ప్రేమ్ కుమార్ , వైస్ ప్రెసిడెంట్, రిటైర్డ్ ఐపీఎస్ అధికారి డాక్టర్ జి. ఆల్ఫ్రెడ్ , సెక్రటరీ ఎబెనైజర్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఏసుదాస్ , బిషప్ భక్తవత్సలం , సంపత్ , హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బుడ్డా సత్యనారాయణ , గడ్డిఅన్నారం డివిజన్ అధ్యక్షులు వేణుగోపాల్ యాదవ్ , దేవాలయ కమిటిల డైరెక్టర్లు కంచర్ల కవిత భవాని శంకర్ నాయకులు షరీఫ్, కందికంటి శ్రీధర్ గౌడ్, చెరుకు చిరంజీవి గౌడ్, శ్రీనాథ్, శరత్ యాదవ్, రమేష్, నందకిశోర్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల మనిషి కామ్రేడ్ చింతపల్లి లక్ష్మారాయుడు

కృష్ణా జిల్లా–గన్నవరం/వాయిస్ టుడే: కామ్రేడ్ చింతపల్లి లక్ష్మారాయుడు తన జీవితకాలమంతా పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేశారని విశ్రాంత అధ్యాపకులు గన్నె వెంకట్రావు అన్నారు. గన్నవరం మండలం బుద్ధవరం గ్రామంలో లక్ష్మారాయుడు స్తూపం వద్ద శనివారం రాత్రి ఆయన 6వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో వెంకట్రావు మాట్లాడుతూ, బుద్ధవరం గ్రామ పరిధిలోని పామర్తి నగర్, రాజీవ్ కాలనీ, రమణమ్మ చెరువు లాంటి ప్రాంతాల్లో ప్రజలకు నివాస స్థలాలు ఇప్పించడంతో పాటు ఆ కాలనీల అభివృద్ధిలో లక్ష్మారాయుడు చేసిన కృషి ఈ గ్రామం ఉన్నంతవరకు ఉంటుందని అన్నారు. సీపీఎం గన్నవరం మండల పార్టీ నాయకులు, ప్రముఖ న్యాయవాది అనుమోలు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, లక్ష్మారాయుడు ఒక అభివృద్ధి ఘనుడని, దానిలో భాగంగానే ఈ ప్రాంతంలో విద్యాసంస్థలు నెలకొల్పడంతో పాటు, ప్రభుత్వం నుంచి వచ్చిన ప్రతి రూపాయిని ముందుగా పేద కుటుంబాలకు చెందిన పేటలలోనే ఖర్చు చేయాలనే నినాదంతో గ్రామాభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చేవారని అన్నారు. లక్ష్మారాయుడు ఆలోచనలు బుద్ధవరానికి మాత్రమే పరిమితం కాదని, గన్నవరం నియోజకవర్గ స్థాయిలో



ఉభయ కమ్యూనిస్ట్ పార్టీలు పేదల అవసరాల కోసం ఏ పోరాటం చేసినా ఆయన ఆలోచనలు కీలకంగా ఉండేవని అన్నారు. అలాంటి నాయకుడు మన మధ్య లేకపోవడం ఈ ప్రాంత ప్రజా ఉద్యమాలకు, పేద వర్గాల అభివృద్ధికి తీరని లోటని, ఆ లోటును భర్తీ చేయాలంటే ఆయన ఆలోచనలకు అనుగుణంగా, ఆయన సోదరులు కామ్రేడ్ చింతపల్లి పాపారావు పేద ప్రజల అభ్యున్నతి కోసం నాటి పాలకుల తుపాకీ గుండ్లకు బలైన అంశాలను గమనించి, వారి స్ఫూర్తితో పోరాటాలు నిర్మించడం ద్వారా మాత్రమే మనం ఆ సోదరులకు నివాళులు అర్పించినవారమవుతామని అన్నారు. అనంతరం బుద్ధవరం గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎలాంటి మచ్చ లేకుండా ప్రజలకు సేవలు అందించి పదవి విరమణ చేసిన బడుగు బాలమ్మ మరియు దాసు దంపతులను దుశ్శాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బుద్ధవరం పీఏసీఎస్ చైర్మన్ ముద్రబోయిన శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు కంభంపాటి లక్ష్మి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కొండా వీరాస్వామి, గొరిపర్తి రామారావు, తాడిశెట్టి చిన వెంకటేశ్వరరావు, ఉభయ కమ్యూనిస్ట్ పార్టీల నాయకులు, కార్యకర్తలు, లక్ష్మారాయుడు అభిమానులు పాల్గొన్నారు.

వాయిస్ ఆఫ్ ప్రజలు
హైదరాబాద్
సోమవారం 6 ఏప్రిల్ 2026



## జగ్జీవన్‌రామ్ సేవలు చిరస్మరణీయం

ఉమ్మడి నిజాంబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 4 వాయిస్ టుడే: పిట్లం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆదివారం మాజీ ఉప ప్రధాని డా. బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కుమ్మరి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేశ అభివృద్ధికి, సామాజిక సమానత్వానికి ఆయన చేసిన సేవలను పాల్గొన్నవారు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అవేస్ బేగ్, వార్డు సభ్యులు, గ్రామ కార్యదర్శి బల్‌రామ్ తదితరులు పాల్గొన్నారు.



## పేదలకు వరం ముఖ్యమంత్రి సహాయ నిధి

ఉమ్మడి నిజాంబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ : పేదలకు సీఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తుందని కామారెడ్డి జిల్లా డీసీసీ ఉపాధ్యక్షుడు సాయిరెడ్డి అన్నారు. ఆదివారం చిన్న కొడపల్లో ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు ఆదేశాల మేరకు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ప్రజా ఆరోగ్యానికి, సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఆయన పేర్కొన్నారు. సర్పంచ్ కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## గౌరారంలో హనుమాన్ జయంతి రథోత్సవం ఘనంగా నిర్వహణ

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 4 : కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని గౌరారం గ్రామంలో శనివారం ఉదయం హనుమాన్ జయంతిని పురస్కరించుకుని రథోత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ లోకినేని హనుమంతరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి హనుమాన్ స్వామికి భక్తిశ్రద్ధలతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ జయశంకర్ విట్టల్ అంజయ్య రాజు సంతు రేంజర్ల సాయిలు నరేందర్ రమేష్ కుమార్ రమేష్ హనుమాన్లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. రథోత్సవం సందర్భంగా గ్రామంలో భక్తి వాతావరణం నెలకొనగా, హనుమాన్ ఆలయం వద్ద ప్రత్యేక అలంకరణలు ఆకట్టుకున్నాయి.



## వేములపల్లిలో ఘనంగా జగ్జీవన్ జయంతి వేడుకలు

వేములపల్లి ఏప్రిల్ 5 (వాయిస్ టుడే ): డా.బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా వేములపల్లి మండల కేంద్రంలో స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పుట్టల సందీప్ కుమార్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈసందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ నిరుపేద దళిత కుటుంబంలో పుట్టిన ఆయన అంటరానితనం, కులవివక్షత ఎదుర్కొని వాటిని రూపుమాపడానికి విద్యా, రాజకీయమే మార్గమని వాటి ద్వారా పోరాడారని అన్నారు. 1935లో " డీప్రెస్ట్ క్లాసెల్ లీగ్ " అనే సంస్థను ఏర్పాటు చేసి దళితుల హక్కులకై ఒక సంస్థని స్థాపించారని అన్నారు. దళితుల హక్కుల కోసమై పోరాడి దేశ ప్రజలలో తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిర్ర మల్లయ్య యాదవ్,అంబేద్కర్ అవార్డు గ్రహీత అమరారపు తిరుమలేష్ వార్డు మెంబర్లు మల్లి కంటి నవీన, మాతంగి సుధీర్, ఎస్ కే హాజీ, మాజీ ఉపసర్పంచ్ అమిరెడ్డి శేఖర్ రెడ్డి, దైద రాజు, చెరుకుపల్లి సైదులు, బొంగర్ల వినోద్, మలికంటి రమేష్, మాతంగి విజయ్ కుమార్,గిరి, మల్లికంటి నాగేష్, పుట్టల జానయ్య, ఏర్పుల వెంకటయ్య గ్రామపంచాయతీ సిబ్బంది పాషా, శ్రీకాంత్ పాల్గొన్నారు.



## ఘనంగా నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి జన్మదిన వేడుకలు

కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన నాగారం ఉప సర్పంచ్ మీసాల నరసింహులు.

వాయిస్ టుడే హత్నూర : నర్సాపూర్ ఎమ్మెల్యే నాగారం గ్రామంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా నాగారం ఉప సర్పంచ్ మీసాల నరసింహులు మాట్లాడుతూ నా ప్రియతమ నాయకురాలు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నిండు నూరేళ్లు చల్లగా ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు వార్డు సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## వెంకటరెడ్డి మృతి కార్మిక వర్గానికి తీరని లోటు



అశ్వాపురం: ఏఐటీయూసీ జాతీయ కార్యవర్గ సభ్యుడు, భారజల ప్లాంట్ ఏఐటీయూసీ గౌరవాధ్యక్షుడు వెంకటరెడ్డి అకాల మరణం కార్మిక వర్గానికి తీరని లోటని ఏఐటీయూసీ జాతీయ కార్యవర్గ సభ్యుడు సింగు నరసింహారావు, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా అన్నారు. గౌతమీనగర్‌లో ఆయన పార్థివదేహానికి ఆదివారం అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు వెంకటరెడ్డి మృతదేహంపై అరుణ పతాకం ఉంచి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మాట్లాడుతూ.. వెంకటరెడ్డి జీవితమంతా ఉద్యోగులు, కార్మికుల కోసమే వెచ్చించారన్నారు. కరోనా సమయంలో ఆయన సేవలు అమూల్యమని, 3 వేల మందికి ఆహారం అందజేశారని తెలిపారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తామన్నారు. అమెర్దలో సీపీఐ మండల కార్యదర్శి అనంతనేని సురేశ్ పెద్దమ్మ విష్ణుప్రియ శనివారం సాయంత్రం మృతి చెందగా నాయకులు అక్కడకూ వెళ్లి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శులు నరాటి ప్రసాద్, మల్లికార్జున్, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి లక్ష్మీకుమారి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు వెంకటేశ్వరరావు, నియోజకవర్గ కార్యదర్శి పుల్లారెడ్డి, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి పవన్ సాయి, నాయకులు రాజేశ్, సురేందర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, లింగయ్య పాల్గొన్నారు.

## గమ్యం చేరకుండానే కాటేసిన మృత్యువు

పాల్వంచ గ్రామీణం: బాబు జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా కార్పొరేటర్లకు సన్మానం ఉండటంతో తన తల్లిని ద్విచక్రవాహనంపై కుమారుడు తీసుకెళ్తున్నాడు. గమ్యానికి 10 మీటర్ల దూరంలోనే కారు రూపంలో వచ్చిన మృత్యువు ఆ యువకుడిని బలికొంది. దీంతో ఆ కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. వివరాల్లోకెళితే.. పాల్వంచ 34వ డివిజన్ కార్పొరేటర్ బట్టు విజయలక్ష్మి .. బస్టాండ్ సమీపంలోని బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద కార్పొరేటర్లకు సన్మానం ఉండటంతో కుమారుడు అఖిల్‌నందన్(18)తో కలిసి ద్విచక్ర వాహనంపై బయలుదేరారు. పోలీస్‌స్టేషన్ ఎదుట యూటర్న్ తీసుకునే క్రమంలో వెనుక నుంచి వచ్చిన ఓ గుర్తు తెలియని కారు ఢీకొట్టింది. దీంతో డివైడర్‌కు ఢీకొన్న అఖిల్‌నందన్ తలకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. కార్పొరేటర్ విజయలక్ష్మి స్వల్ప గాయాలతో బయటపడ్డారు. మృతదేహాన్ని పాల్వంచ సీహెచ్‌సీకి తరలించారు. అఖిల్ ఇటీవలే ఇంటర్ పరీక్షలు రాశాడు. పోలీసులు కారు కోసం తీవ్రంగా గాలించారు. పాల్వంచ నుంచి బూర్గంపాడు వరకు ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించి ప్రమాదానికి కారణమైన కారును గుర్తించి, డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు సమాచారం.



## భద్రాద్రి జిల్లాలో రోడ్డు ప్రమాదం.. ఇద్దరికి తీవ్ర గాయాలు

ఇల్లందు గ్రామీణం: ఇల్లందు – మహబూబాబాద్ మార్గం ముకుందాపురం వద్ద రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ముకుందాపురం నుంచి బయ్యారంకి ప్రయాణికులతో వెళ్తున్న ఆటోను వరంగల్ నుంచి భద్రాచలం వెళ్తున్న కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న బయ్యారం మండలం ఇరుసులాపురం గ్రామానికి చెందిన ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. వారిని 108 వాహనంలో మహబూబాబాద్ ఆస్పత్రికి తరలించారు.

## బాబు జగ్జీవన్ రామ్ జీవితం అందరికీ ఆదర్శం: భట్టి విక్రమార్క

ఖమ్మం: కేంద్ర మంత్రిగా దేశ ప్రజాస్వామ్య పునాదులను బలోపేతం చేయడంలో బాబు జగ్జీవన్ రామ్ పాత్ర చిరస్మరణీయమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని నగరంలోని ఎన్టీఆర్ సర్కిల్‌లో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. బాబు జగ్జీవన్ రామ్ సామాజిక మార్పు కోసం అనేక పోరాటాలు చేసి భావితరాలకు దిక్సూచిలా నిలిచారన్నారు. అత్యంత పేదరికం నుంచి అత్యున్నత స్థాయికి ఎదిగిన జగ్జీవన్ రామ్ జీవితం అందరికీ ఆదర్శం అని అన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి , కమిషనర్ సునీల్ దత్, శాసనసభ్యులు రాందాస్ నాయక్, కనకయ్య, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ నాగేశ్వరరావు, డీసీసీ అధ్యక్షుడు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## హిందూ సమ్మేళనం విజయవంతం చేద్దాం...

### హిందూ ధార్మిక సంఘాల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ



ముక్తల్ ఏప్రిల్ 05 వాయిస్ టుడే ప్రతినిధి: మఖ్తల్ పట్టణం శ్రీ రామ్ లీలా మైదానంలో ఏప్రిల్ 6వ తేదీ హిందూ సమ్మేళనం కార్యక్రమము నిర్వహిస్తున్నట్లు హిందూ సమ్మేళన సమితి అధ్యక్షులు డాక్టర్ శ్రీరాములు గారు తెలిపారు. హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మఖ్తల్ పట్టణ పురవీధుల గుండా బైక్ ర్యాలీ నిర్వహించారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఉత్సవాలలో భాగంగా హిందువులందరిని ఏకం చేయడం కోసం దేశవ్యాప్తంగా హిందూ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో హిందూ సమ్మేళనాలు నిర్వహిస్తున్నామని అందులో భాగంగా మఖ్తల్ పట్టణ కేంద్రంలో కూడా హిందూ సమ్మేళన కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి మఖ్తల్ పట్టణ మరియు పరిస గ్రామాల నుంచి హిందూ బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో హిందూ ధార్మిక సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అత్నూర్ చేనిగేపల్లి గ్రామాలకు ఐమాక్స్ లైట్ల మంజూరు




ఝరాసంగం(వాయిస్ టుడే) ఏప్రిల్05 : నాల్కల్ మండలంలోని అత్నూర్, చేనిగేపల్లి గ్రామాలకు జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్‌కుమార్ శెట్కార్. ఎంపీ నిధులతో రెండు గ్రామాలకు ఐమాక్స్ లైట్లను మంజూరు చేశారు. చేసిన అత్నూర్ గ్రామానికి 2 ఐమాక్స్ లైట్లు, చేనిగేపల్లి గ్రామానికి 2 ఐమాక్స్ లైట్లు కలిపి మొత్తం రూ.4 లక్షల విలువైన నిధులను ఎంపీ ఫండ్ ద్వారా విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ వైస్ ఎంపీపీ మొహమ్మద్ గౌసొద్దీన్, మొహమ్మద్ రఫీయొద్దీన్, అత్నూర్ ఎంపీటీసీ తదితర స్థానిక నాయకులు పాల్గొన్నారు. రెండు గ్రామాల ప్రజల తరపున ఎంపీ ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే జహీరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్. సహకారం, మండల కాంగ్రెస్ నాయకుల మద్దతు, రెండు గ్రామాల సర్పంచ్‌ల సహకారం పట్ల ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## శ్రీనగర్ కాలనీ షాలోమ్ చర్చిలో ఘనంగా ఈస్టర్ పండగ వేడుకలు

### వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్

హుజూర్ నగర్, ఏప్రిల్,05 (వాయిస్ టుడే ప్రతినిధి): హుజూర్ నగర్ పట్టణంలోని శ్రీనగర్ కాలనీ షాలోమ్ చర్చిలో ఆదివారం ఈస్టర్ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది పాస్టర్ జి,జె, కాంతారావు ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హుజూర్ నగర్ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ , 18వ వార్డు కౌన్సిలర్ జక్కుల మల్లయ్య, 19వ వార్డు కౌన్సిలర్ వల్లపుదాసు కృష్ణ గౌడ్ హాజరై ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలోని మౌలిక సదుపాయాల కు ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చి, అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేసేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు అనంతరం, స్థానిక నాయకులు క్రైస్తవ సోదరులకు ఈస్టర్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రేమ, శాంతి, సేవా భావం ప్రతి ఒక్కరి జీవితంలో పెంపొందించుకోవాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో షాలోమ్ సంఘ కాపరి పాస్టర్ జి,జె, కాంతారావు, సెక్రటరీ డాక్టర్ పి. డానియల్ , ట్రెజరర్ ఎన్.స్వాతి రాజ్ కుమార్ ,సుమలత, విజయలక్ష్మి ,ధారా విములమ్మ తదితర సభ్యులు పాల్గొన్నారు.



## జహీరాబాద్‌లో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పి నరసింహారెడ్డి

ఝరాసంగం ఏప్రిల్ 05 (వాయిస్ టుడే): జహీరాబాద్ పట్టణంలో వస్తాపూర్ మాజీ ఉప ప్రధానమంత్రి, సంఘసంస్కర్త డా. బాబు జగ్జీవన్ రామ్ గారి జయంతిని పురస్కరించుకొని జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.కార్యక్రమంలో జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి. నరసింహ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వి. రాములు, సిడిసి డైరెక్టర్ మల్లారెడ్డి దిడ్గి, గ్రామ సర్పంచ్ జగదాంబ సోమశేఖర్, మల్చల్మే సోసైటీ వైస్ చైర్మన్ ఇమామ్ పటేల్, సీనియర్ నాయకుడు కే. నర్సింలు తదితరులు, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**